

ఉష్ణోగ్రత (అంచనా)

11-5-2025	గరిష్ఠం	కనిష్ఠం
గుంటూరు	41	27
తెనాలి	40	28
నరసరావుపేట	40	27
బాపట్ల	38	28
రెంటచింతల	40	28
చీరాల	38	28

ఆరంచలపై అసంతృప్తి

- రేషన్ కార్డులకు పాత విధానంలోనే మూల్యాంకనం
- గతంలో వివిధ కారణాలతో రద్దు అయిన వారే మళ్లీ దరఖాస్తు
- గతంలో ఏ ప్రభుత్వం ఇలా మూల్యాంకనం చేయలేదంటున్న పేదలు



గుంటూరు, మే 10 (ఆంధ్రజ్యోతి): ఎన్నో నెలలుగా రేషన్‌కార్డుల కోసం పలువురు ఎదురు చూస్తున్నారు. దీంతో వందల సంఖ్యలో పేదలు దరఖాస్తులతో గ్రామ, వార్డు సచివాలయాల బాట పడుతు న్నారు. అయితే కొత్తగా రేషన్‌కార్డుల దరఖాస్తులు స్వీకరించే విషయంలో సిక్స్ స్టెప్ వ్యాలిడేషన్ (ఆరు అంచెల మూల్యాంకనం)ని ప్రభుత్వం యథాతథంగా కొనసాగిస్తున్నది. గ్రామ/వార్డు సచివాల యాల్లో ఈ నెల 7 నుంచి సెక్రటరీలు రేషన్‌కార్డు దరఖాస్తులను స్వీకరిస్తున్నారు. నూతన రేషన్ కార్డుల జారీ, కార్డులో సభ్యుల విభజన, చిరు నామా మార్పు, కొత్త సభ్యులను చేర్చడం, ఉన్న వారిని తొలగించడం, కార్డులను సరెండర్ చేసే సర్వీసులకు అప్లికేషన్లు తీసుకోవాలని ప్రభుత్వం సచివాలయాల కార్యదర్శులను ఆదేశించింది. అయితే వాటిని ఆన్ లైన్‌లో అప్‌లోడ్ చేయడానికి నవశకం బెనిఫిషియరీ మేనేజ్‌మెంట్ (ఎన్‌బీఎం) లాగిన్‌లోకి వెళ్లి ఈ మూల్యాంకనంలో అర్హత సాధించారా, లేదా అనేది పరిశీలిస్తున్నారు. ఆ తర్వాతనే దరఖాస్తుని అప్‌లోడ్ చేస్తున్నారు. వైసీపీ హయాంలో జరిగిన తప్పులను సరి చేయడం లేదు. అదేమంటే సంబంధిత డిపార్టు మెంట్‌కు వెళ్లి లేఖ తెచ్చుకోవాలని సెక్ర టరీలు సల హా ఇస్తున్నారు. అప్పుడు ఆ లెటర్‌తో పాటు అప్లికేష న్‌ని ప్రభుత్వానికి ఆన్‌లైన్‌లో పంపుతా మంటున్నారు. గతంలో ఏ ప్రభుత్వం ఇలాంటి మూల్యాంకనం చేయలేదు. కేవలం ఆదాయం ధ్రువీకరించుకుని కార్డు జారీ చేసే వారు. ఇప్పటి వరకు దారిద్ర్య రేఖకు దిగువన ఉంటూ రేషన్ కార్డు లేని కుటుంబాలు లేవు. ప్రస్తుతం వస్తున్న దరఖాస్తులన్నీ గతంలో వివిధ కారణాలతో రద్దు చేసిన వాటిల్లోని సభ్యులే తా జాగా దరఖాస్తులు పెడుతున్నారు. సిటిజన్ హౌస్‌హోల్డ్ మ్యాపింగ్ డేటాలో చనిపోయిన వారి వివరాలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో ఆయా పేర్లను తొలగిస్తున్నారు. ఇప్పుడు సచివాలయాల్లో సిబ్బంది చేస్తున్నదల్లా కొత్తగా సభ్యులు చేర్పు, చనిపోయిన వారి పేర్ల తొలగింపు, చిరునామాల మార్పు దరఖాస్తులను మాత్రమే ప్రాసెసింగ్ చేస్తున్నారు.

తప్పులను సవరించకుండానే..

గతంలో ఆరు అంచెల మూల్యాంకనంతో గుం టూరు, బాపట్ల, పల్నాడు జిల్లాల్లో వందల సంఖ్యలో కార్డులను తొలగించారు. అనర్హులుగా తేల్చిన అంశాలు తమకు వర్తించవని ఆయా కార్డుదారులు అప్పట్లో సచివాలయాల చుట్టూ తిరిగినా ఫలితం లేకుండా పోయింది. ప్రస్తుతం రేషన్ కార్డులకు అవకాశం వచ్చిందని.. ఆ తప్పులను సవరించి కొత్తగా కార్డులు ఇస్తారని పలువురు భావించారు. అయితే ఆ తప్పుల సవరణలకు అవకాశం ఇవ్వకుండా.. పాత విధానంలోనే మూల్యాంకనంపై పేదలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. విద్యుత్ బిల్లు ఆరు నెలల సగటు వాడకం 300 యూనిట్ల కంటే అధికంగా ఉందని, ఆదాయ పన్ను చెల్లిస్తున్నారని, కారు ఉందని, పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో ఆస్తులున్నాయని, ప్రభుత్వ ఉద్యోగిగా ఉన్నారని వంటి కారణాలు చూపించి పెద్దసంఖ్యలో రేషన్ కార్డులు తొలగించారు. దీంతో వివిధ సంక్షేమ పథకాలకు కూడా వారంతా అనర్హులయ్యారు. దీని వల్ల అప్పట్లో గందర గోళం తలెత్తింది. ముఖ్యంగా ఒకే పేరుతో రెండు, మూడు విద్యుత్ మీటర్లుంటే వాటిని ఒకటిగా లెక్కించి అనర్హత వేటు వేశారు. బ్యాంకు రుణం కోసం ఐటీ కడితే అనర్హులుగా చేశారు. పట్టణ ప్రాంతాల్లో రెండు అంతస్తుల ఇల్లు ఉంటే కింద, పైన కలిపి ఎస్‌ఎఫ్‌టీని లెక్కించి ప్రభుత్వం అనుమతించిన దాని కంటే ఎక్కువ విస్తీర్ణంలో ఇల్లు ఉందని పేర్కొంటూ కార్డులు తొలగించారు. వీటిని సరి చేసుకునేందుకు అవకాశం లేకుండా పాత విధానాన్ని ప్రభుత్వం అవలంబిస్తుం డటంపై దరఖాస్తుదారులు అసంతృప్తి వ్యక్తం చేస్తు న్నారు. ఇన్‌కం ట్యాక్స్ కట్టే పిల్లలు పెళ్లి చేసుకుని వేరుపడిపోయారని, ఇప్పుడు వారి పేర్లను తొలగించమని దరఖాస్తు చేస్తే ఆమోదించడం లేదని పలువురు తెలిపారు. ఇన్‌కంట్యాక్స్ విషయంలో సంబంధిత శాఖ నుంచి లెటర్ తీసుకురమ్మంటు న్నారని, ఆ డిపార్టు మెంట్‌లోకి అడుగు పెట్టడమే కష్టమైతే, అక్కడి నుంచి లెటర్ ఎలా తీసుకురాగలమని ప్రశ్నిస్తున్నారు.



తుది దశకు.. సీఆర్డీఏ కార్యాలయం

- శరవేగంగా ఇంటీరియర్ పనులు
- 3000 చ.మీ. విస్తీర్ణంలో కాన్ఫరెన్స్ హాలు
- కార్యాలయానికి అనుబంధంగా మూడు భారీ నిర్మాణాలు
- మరో నెలలో అమరావతి నుంచి సీఆర్డీఏ కార్యకలాపాలు

గుంటూరు, మే 10 (ఆంధ్రజ్యోతి): దాదాపు ఆరేళ్ల క్రితం ఆగిపోయిన సీఆర్డీఏ కార్యాలయం త్వరలో అందుబాటులోకి రానుంది. మరో నెలలో రాజధాని అమరావతి నుంచే సీఆర్డీఏ కార్యకలాపాలు కొనసాగనున్నాయి. రాజధానిలో ముమ్మరంగా పనులు ప్రారంభమైన నేపథ్యంలో విజయవాడలోని కార్యాలయం నుంచి కార్యకలాపాలు చేయడం అధికారులకు కొంచెం కష్టతరంగా మారింది. ఈ నేపథ్యంలో శరవేగంగా కార్యాలయ పనులు పూర్తి చేసేందుకు అధికారులు ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ క్రమంలో గడిచిన నెల రోజులుగా రోజుకు 500 మందికి పైగా కార్మికులు నిర్విరామంగా పనిచేస్తుండడంతో భవన నిర్మాణం దాదాపు తుది దశకు చేరింది. రాజధాని నిర్మాణంలో అత్యంత కీలకమైన సీఆర్డీఏ కార్యాలయ పనులు వైసీపీ ప్రభుత్వ హయాంలో నిలిచిపోయాయి. ఈ నేపథ్యంలో కూటమి ప్రభుత్వం సీఆర్డీఏ కార్యాలయ నిర్మాణంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంది. దీంతో సీఆర్డీఏ కార్యాలయాన్ని ఈ నెలాఖరులోగా అందుబాటులోకి తీసుకురావాలని భావిస్తోంది. ఈ నేపథ్యంలో నిర్మాణ సంస్థకు పనులు పురమాయించింది. ప్రతి రోజూ 500 మందికి పైగా కార్మికులు, ఇంజనీర్లు, టెక్నీషియన్లు పనిచేసి బిల్డింగు నిర్మాణాన్ని తుది దశకు తీసుకువచ్చారు. బిల్డింగు వెలుపల భాగంలో అద్దాల ఏర్పాటు దాదాపుగా పూర్తయింది. పై భాగంలో జరిగే పనుల కోసం భారీ క్రేన్‌ను రప్పించి పనులు చేస్తున్నారు.



కార్యాలయంలో జరుగుతున్న సీలింగ్ పనులు

చురుగ్గా ఇంటీరియర్ పనులు

సీఆర్డీఏ కార్యాలయ భవనం వెలుపల పనులకు సమాంతరంగా లోపల పనులు కూడా పూర్తవుతున్నాయి. ఇప్పటికే అన్ని ఫ్లోర్లలో విద్యుత్ కనెక్షన్లు, ఫైర్‌సేఫ్టీ పైపులు, సెంట్రల్ ఏసీ ఏర్పాటు, ఉద్యోగుల గ్లాస్ ఛాంబర్ల పనులు దాదాపుగా పూర్తయ్యాయి. భవనంలోని 3, 4 ఫ్లోర్లలో సీలింగ్ పనులు జరుగుతున్నాయి. భవనంలో వృత్తాకారంలో మెట్ల వరుస పూర్తయింది. కాగా ప్రతి ఫ్లోర్లో హాలు భాగంలో సీలింగును కలపతో అందంగా తీర్చిదిద్దుతున్నారు. అన్ని ఫ్లోర్లలో ఫ్లోరింగ్ కూడా పూర్తయింది.

అనుబంధ నిర్మాణాలు

సీఆర్డీఏ కార్యాలయానికి వెనుక భాగంలో ఇనుప స్తంభాలు, రేకులతో భారీ నిర్మాణాన్ని చేపట్టారు. అది దాదాపుగా పూర్తయింది. భవనానికి ముందు భాగాన కూడా ఇలాంటి నిర్మాణాలు చేపడుతున్నారు. లింగాయపాలెం సరిహద్దుల్లో సీడ్ యాక్సిస్ రోడ్డు పక్కన ఈ నిర్మాణాలను ఒక్కొక్కటి 3 వేల చదరపు మీటర్ల విస్తీర్ణం ఉండేలా విశాలంగా నిర్మిస్తున్నారు. ఈ నిర్మాణాల్లో ఫ్లోరింగ్ పనులు వేగంగా జరుగుతున్నా యి. ఇనుము, కాంక్రీటుతో ఫ్లోరింగ్ వేస్తున్నారు. ఇప్పటికే ఆ నిర్మాణం పూర్తి కావస్తుండగా, మరో నిర్మాణాన్ని ప్రారంభించారు.



కార్యాలయంలో జరుగుతున్న ఇంటీరియర్ వర్క్

తెనాలిలో రౌడీయిజాన్ని రూపుమాపుతాం..!

- రౌడీషీటర్ల ఇంటికి నేరుగా వెళ్లిన ఎస్పీ సతీష్‌కుమార్
- నేరప్రవృత్తిని కొనసాగిస్తే నగర బహిష్కరణ



తెనాలిలో వివరాలు తెలుసుకుంటున్న ఎస్పీ సతీష్‌కుమార్

6

మంగళగిరిలో.. స్త్రీశక్తి సౌరభాలు

- 3508 మంది జీవితాల్లో ఉపాధి వెలుగు
- ఉచితంగా టైలరింగ్ శిక్షణ.. కుట్టుమిషన్ల పంపిణీ
- ప్రతిపక్షంలో లోకేశ్ ప్రారంభం.. నేటికీ కొనసాగింపు

మంగళగిరి, మే 10 (ఆంధ్రజ్యోతి): నియోజకవర్గంలో స్త్రీశక్తి కాంతులు విరాజిల్లుతున్నాయి. ప్రతిపక్షంలో ఉన్నప్పటి నుంచే లోకేశ్ స్త్రీశక్తి పథకానికి శ్రీకారం చుట్టారు. ఈ పథకం కింద ఇప్పటివరకు లోకేశ్ తన సొంత నిధులతో 3508 మంది మహిళలకు కుట్టులో ఉచిత శిక్షణను ఇప్పించడంతోపాటు వారందరికీ కుట్టుమిషన్లను ఉచితంగా పంపిణీ చేయించారు. నియోజకవర్గంలో కులమతాలకు అతీతంగా ఆసక్తి కలిగిన మహిళలకు ఉచితంగా బ్యూటీషియన్, టైలరింగ్ కోర్సులలో శిక్షణను ఇప్పించే లక్ష్యంతో స్త్రీశక్తి పథకాన్ని ఆరంభించారు. మంగళగిరిలోని టీడీపీ కార్యాలయం డాక్టర్ ఎమ్మెస్సెస్ భవన్‌లో 2022 జూన్ 20న ఈ పథకాన్ని ప్రారంభించారు. ఈ కేంద్రం ద్వారా ఇప్పటి వరకు 43 బ్యాచులలో 2226 మందికి నిపుణులైన వారితో శిక్షణను ఇప్పించారు. శిక్షణా కాలంలో దారం సూది కూడా ఉచితంగా అందజేశారు. శిక్షణ పూర్తిచేసుకున్న వారికి సర్టిఫికెట్లను అందజేసి కుట్టుమిషన్లను పంపిణీ చేశారు. మంగళగిరితో పాటు తాడేపల్లిలో కూడా మరో స్త్రీశక్తి కేంద్రాన్ని 2023 ఫిబ్రవరి ఒకటిన ప్రారంభించారు. ఈ కేంద్రం ద్వారా ఇప్పటివరకు 17 బ్యాచుల్లో 666 మంది మహిళలకు ఉచిత కుట్టుమిషన్లను పంపిణీ చేశారు. అలాగే దుగ్గిరాలలో 2023 ఏప్రిల్ 10న ప్రారంభించిన కేంద్రంలో 16 బ్యాచులను నిర్వహించి 616 మందికి కుట్టుమిషన్లను ఉచితంగా అందజేశారు. ఇలా నియోజకవర్గంలో మొత్తం 3508 మందికి కుట్టుమిషన్లను అందజేశారు. వీరంతా టైలరింగ్ చేసుకుంటూ ఉపాధి పొందుతున్నారు.



ఉచితంగా కుట్టుమిషన్లను అందజేస్తున్న తెలుగు మహిళలు

ఉపాధ్యాయ.. బదిలీలకు వేళాయే

- రెండు, మూడు రోజుల్లో నోటిఫికేషన్ విడుదల?
- ఉమ్మడి గుంటూరు జిల్లాలో 4,000 మందికి పైగా స్థానచలనం
- మార్గదర్శకాలు విడుదల చేసిన పాఠశాల విద్యాశాఖ
- ప్రాథమిక సమాచారం ఆధారంగా నివేదిక సిద్ధం చేసిన అధికారులు

గుంటూరు(విద్య), మే 10 (ఆంధ్రజ్యోతి): ఉపాధ్యాయుల బదిలీలకు రంగం సిద్ధమైంది. ఉమ్మడి జిల్లా ప్రాతిపదికన బదిలీలకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. పాఠశాల విద్యాశాఖ మార్గదర్శకాలు జారీ చేసింది. ఈ పరిస్థితుల్లో గుంటూరు, పల్నాడు, బాపట్ల జిల్లాలకు సంబంధించి బదిలీలకు అవసరమైన ప్రాథమిక సమాచారాన్ని విద్యాశాఖ అధికారులు సేకరించి ఉన్నతాధికారులకు నివేదిక అందజేశారు. ఉమ్మడి గుంటూరు జిల్లాలో ప్రభుత్వ జడ్పీ, మున్సిపల్ కార్పొరేషన్ యాజమాన్యాల పరిధిలో ఎస్జీటీ, స్కూల్ అసిస్టెంట్, ప్రధానోపాధ్యాయుల కేటగిరిలో దాదాపు 13 వేల మందికి పైగా ఉపాధ్యాయులు ఉన్నారు. వీరిలో దాదాపు 2000 మందికి పైగా ఉపాధ్యాయులు తప్పనిసరిగా బదిలీ కావాల్సి ఉంది. మరో రెండు వేల మందికి అర్హతలను బట్టి బదిలీలు జరిగే అవకాశం ఉందని ఉపాధ్యాయ సంఘాలు చెబుతున్నాయి. రెండు మూడు రోజుల్లో బదిలీలకు సంబంధించిన పూర్తిస్థాయి నోటిఫికేషన్ జారీ అయ్యే అవకాశం ఉందని ఉపాధ్యాయ సంఘాలు చెబుతున్నాయి. ప్రధానోపాధ్యాయులు(గ్రేడ్-2), ఉపాధ్యాయులు తప్పనిసరిగా బదిలీ అవనున్నారు.



మార్గదర్శకాలు ఇలా..

- ఏదైనా పాఠశాలలో ఐదు విద్యా సంవత్సరాలు పూర్తి చేసిన గ్రేడ్-2 ప్రధానోపాధ్యాయులు, ఏదైనా పాఠశాలలో 8 విద్యా సంవత్సరాలు పూర్తి చేసిన ఉపాధ్యాయులకు బదిలీలు ఉంటాయి.
- కనీసం రెండు విద్యా సంవత్సరాలు పని చేసిన వారి బదిలీకి అవకాశం ఉంది.
- ఏ విద్యా సంవత్సరంలో అయినా మే 31 నాటికి 9 నెలలు పనిచేస్తే అది పూర్తి విద్యా సంవత్సరంగా పరిగణిస్తారు.
- రెండేళ్లలో ఉద్యోగ విరమణ చేసే వారు తమ కోరిక మేరకు మాత్రమే బదిలీ అవుతారు.
- 50 ఏళ్ల లోపు పురుష ఉపాధ్యాయులు, గర్ల్స్ హైస్కూల్‌లో పని చేస్తే తప్పనిసరిగా బదిలీ చేయాలి.
- మహిళా ఉపాధ్యాయులు లేని పరిస్థితుల్లో, 50 ఏళ్లు పైబడిన పురుష ఉపాధ్యాయులకు అవకాశం ఇవ్వవచ్చు.
- ఎన్‌సీసీ అధికారులైన వారిని సంబంధిత యూనిట్ ఉన్న పాఠశాలకు బదిలీ చేయాలి.
- లైంగిక వేధింపుల(పోస్కో) కేసులు ఎదుర్కొంటున్న ఉపాధ్యాయులను బాలికల పాఠశాలల్లో లేకుండా ఇతర ప్రాంతాలకు బదిలీ చేయాలి.

పాయింట్లు ఇలా..

ఉపాధ్యాయులు మే 31 నాటికి చేసిన సేవ ఆధారంగా పాయింట్లు కేటాయిస్తారు ఇందులో మొత్తం ఐదు పాయింట్లు ఉంటాయి.

- జంట ఉద్యోగులుగా ఉన్న దంపతులకు ఐదు పాయింట్లు
- 40 ఏళ్లు దాటి పెళ్లి కాని మహిళా ఉపాధ్యాయులకు ఐదు పాయింట్లు
- శారీరక, మానసిక లోపాలతో ఉన్న వారికి 5-7 పాయింట్లు(లోప శాతం ఆధారంగా)
- బాధ్యతాయుతమైన సంఘాల నాయకులు (ఉద్యోగ సంఘాలు) ఐదు పాయింట్లు
- ఐదేళ్ల కంటే తక్కువ జ్ఞాన థలసీమియా, డయాలసిస్ వంటి వ్యాధులతో బాధపడేవారికి బదిలీల్లో ప్రాధాన్యం ఇస్తారు.

ప్రాధాన్య కేటగిరీలు ...

- 100% చూపు లోపం లేదా 80% పైగా శారీరక లోపం, 75% చూపు లోపం లేదా 70% పైగా వినికిడి లోపం, విడాకులు తీసుకున్న మహిళలు (పునర్వి వాహం అయితే వర్తించదు).
- తీవ్రమైన అనారోగ్యం ఉన్నవారు(క్యాన్సర్, ఓపెన్ హార్ట్ సర్జరీ, కిడ్నీ ట్రాన్స్‌ప్లాంట్, మొదలైనవి).
- జువనైల్ డయాబెటిస్, థలసీమియా సంతానం ఉంటే ప్రాధాన్యం ఇస్తారు.

ఇదో.. కొత్త పతకం!

8

- ప్రభుత్వ పథకాల పేరుతో వాట్సాప్ మెస్సేజీలు
- నొక్కితే వ్యక్తిగత సమాచారం, నగదు నొక్కేస్తున్నారు..
- పీఎం కిసాన్ లబ్ధిదారులే టార్గెట్..
- డిప్యూటీ సీఎం పేరుతో.. రుణ పథకమంటూ నోటిఫికేషన్లు..

తెనాలికి.. ప్యారిస్ తరహా అందాలు

రూ.40 కోట్లతో మున్సిపల్ భవన నిర్మాణం

- 105 ఏళ్ల మున్సిపాలిటీకి ఆధునిక కార్యాలయం
- మూడు కాల్వలు, ట్రాక్ దాటిస్తూ ఫుట్ ఓవర్ బ్రిడ్జి
- కొత్త నిర్మాణాలపై ప్రకటన చేసిన మంత్రి మనోహర్



అధికారులు, ఆర్కిటెక్టర్‌తో చర్చిస్తున్న మంత్రి మనోహర్

తెనాలి, మే 10 (ఆంధ్రజ్యోతి): తెనాలి మున్సిపాలిటీ ఆవిర్భవించి 105 ఏళ్లు పూర్తి చేసుకుంది. ఇప్పటికే ఆంధ్రాప్యారిస్‌గా తెనాలి వినతికెక్కింది. ఈ నేపథ్యంలో తెనాలికి ప్యారిస్ తరహా అందాలు తీసుకొచ్చేలా నూతన మున్సిపల్ కార్యాలయ భవనం, అత్యాధునిక ఫుట్ ఓవర్ బ్రిడ్జిల నిర్మాణం చేపట్టేందుకు రంగం సిద్ధమైంది. రాజధాని దగ్గర్లో ఉండటంతో విజయవాడ, గుంటూరు నగరాలకు దీటుగా తెనాలిని అభివృద్ధి చేసేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఈ క్రమంలో హైదరాబాద్‌కు చెందిన ఆర్కిటెక్చర్లతో స్థానిక ఎమ్మెల్యే, మంత్రి మనోహర్ చర్చలు జరిపారు. కొత్త భవన నమూనానూ శనివారం మంత్రి తెనాలిలో విడుదల చేశారు. రూ.40 కోట్లు కేటాయించామని వాటి ద్వారా ఆధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో రాజధాని భవనాలకు దీటుగా మున్సిపల్ భవనాన్ని నిర్మించనున్నట్లు చెప్పారు. పట్టణ నడిబొడ్డున ప్రజలకు సేవలందించేందుకు మున్సిపల్ కార్యాలయ భవనాన్ని 1966లో నిర్మించారు. ఈ భవనం శిథిలావస్థకు చేరుకుంది. దీని స్థానంలో ఆధునికంగా ప్యారిస్ తరహా అందాలతో కొత్త భవనాన్ని నిర్మించాలని గతంలోనే ఆలోచించారు. అయితే కార్యరూపం దాల్చలేదు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం వచ్చిన కొద్ది నెలల్లోనే దీనిపై కార్యాచరణ రూపొందించారు. పీపీపీ విధానంలో భవనాన్ని నిర్మించాలని నిర్ణయించారు. భవనం ఐదు అంతస్తుల ఎత్తులో ఉంటుందని,



పరిపాలనా భవనం, కౌన్సిల్ హాల్, ఇతర విభాగాలకు ప్రత్యేకంగా ఫ్లోర్లు ఉంటాయని మంత్రి మనోహర్ తెలిపారు. పాత భవనాన్ని వచ్చే నెలలో కూల్చివేసి, మహాత్మాగాంధీ కూరగాయల మార్కెట్ భవనంలోకి తాత్కాలికంగా మున్సిపల్ విభాగాలను మార్చనున్నట్లు ఛైర్‌పర్సన్ రాధిక, కమిషనర్ శేషన్నలు తెలిపారు.

పాదచారుల కోసం బ్రిడ్జి..

మున్సిపల్ కార్యాలయం ఎదుట అన్న క్యాంటీన్ నుంచి చెంచుపేట వరకు ప్రస్తుతం ఉన్న ఓవర్ బ్రిడ్జి ప్రాంతంలో పాదచారుల కోసం ప్రత్యేకంగా ఫుట్ ఓవర్ బ్రిడ్జిని నిర్మించాలని నిర్ణయించారు. ఎన్నికల ప్రచారంలో ఫుట్‌ఓవర్ బ్రిడ్జి గురించి మనోహర్ ప్రకటించారు. ప్రస్తుతం ఉన్న బ్రిడ్జిపై ట్రాఫిక్ పెరిగిపోవడం, ప్రమాదాల నేపథ్యంలో పాదచారుల కోసం బ్రిడ్జిని నిర్మించాలని నిర్ణయించారు. ప్రస్తుతం ఉన్న రైల్వే ఓవర్ బ్రిడ్జి కేవలం రైల్వే ట్రాక్‌ను దాటించటానికి మాత్రమే ఉపయోగపడుతుంది. ఈ ఫుట్ ఓవర్ బ్రిడ్జి మూడు కాల్వలను దాటుతూ, చెంచుపేట వైపు నుంచి మార్కెట్ సెంటర్‌కు రావడానికి సురక్షితమైన మార్గంగా ఏర్పడనుంది. శనివారం కార్యాలయంలో మంత్రి పురపాలక సంఘ భవన నమూనాలను అధికారులతో కలిసి పరిశీలించారు.

అలరించిన ఆహ్వాన నాటిక పోటీలు

పొన్నూరుటౌన్, మే 10: పొన్నూరు పట్టణంలోని పొన్నూరు కళా పరిషత్ ఆధ్వర్యంలో నాలుగురోజుల పాటు నిర్వహించిన 24వ ఉభయ తెలుగురాష్ట్రాల స్థాయి నాటిక పోటీలు అలరించాయి. శనివారం చివరిరోజు బోయపాటి హేమలత కళా ప్రాంగణంలో చెల్లా దేవాన్షి నాయుడు శాస్త్రీయ నృత్యంతో నాటిక పోటీలు ప్రారంభం అయ్యాయి. పీటీ మాధవ్ రచనలో గోకరాజు విజయ్ దర్శకత్వంలో శ్రీ సాయి ఆర్ట్స్ కొలకలూరి వారి జనరల్ బోగీలు నాటికను ప్రదర్శించారు. జీవితంలో రైలు



జనరల్ బోగీలు నాటికలోని ఓ సన్నివేశం

ప్రయాణం చేయని సామాన్యులు ఉండరు. జనరల్ బోగీలలో ప్రయాణించే సామాన్యుల ఇబ్బందుల గురించి ఇతివృత్తంతో జనరల్ బోగీలు నాటికను ప్రదర్శించారు. జనరల్ బోగీలో ప్రయాణికుల పరిస్థితి, రైలు ప్రమాదాలు జరిగినపుడు జనరల్ బోగీలలో ప్రయాణిస్తున్న మృతుల కుటుంబాలకు జరుగుతున్న అన్యాయం ఇతివృత్తాంతంగా సావిత్రమ్మ అనే సామాన్యురాలు చేసిన న్యాయ పోరాటం కథాంశం ఆకట్టుకుంది. రైలు ప్రయాణంలో జనరల్ బోగీలో ప్రయాణిస్తూ మృతి చెందిన కొడుకు వివరాలు పొందడానికి ఆచూకీ కోసం చేసిన పోరాటం నాటిక సన్నివేశాలు అందరినీ ఆకట్టుకున్నాయి. గుంటూరు శ్రీ సద్గురు కళా నిలయం వారి కమనీయం నాటిక చివరి నాటికగా ప్రదర్శించబడింది. కళాకారుడు పడుతున్న ఇబ్బందులు కళాభిమానాన్ని భావితరాలకు పరిచయం చేయాలనే అంశంతో కమనీయం నాటికను ప్రదర్శించారు. అలాగే కల్లూరి సాంబయ్య చేసిన అశ్వర్థామ ఏకపాత్రాభినయం ఆకట్టుకుంది. నాటిక పోటీలను వీక్షించేందుకు పొన్నూరు పరిసర ప్రాంతాలకు చెందిన కళాభిమానులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

సమగ్రాభివృద్ధితోనే రాష్ట్ర ప్రగతి

● మాజీ మంత్రి వడ్డే శోభనాద్రీశ్వరరావు



సమావేశంలో ప్రసంగిస్తున్న మాజీమంత్రి వడ్డే శోభనాద్రీశ్వరరావు

గుంటూరు కార్పొరేషన్, మే 10(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో 26 జిల్లాల సమగ్రాభి వృద్ధితోనే రాష్ట్ర ప్రగతి సాధ్యమౌతుందని, వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యం ఇవ్వాలని మాజీ మంత్రి వడ్డే శోభనాద్రీశ్వరరావు పేర్కొన్నారు. శనివారం గుంటూరులో జనచైతన్య వేదిక ఆధ్వర్యంలో "ఆంధ్రప్రదేశ్ సమగ్రాభివృద్ధి" పై జన చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు వల్లంరెడ్డి లక్ష్మణ రెడ్డి అధ్యక్షతన జన చైతన్య వేదిక హాలులో జరిగిన ముఖాముఖి కార్యక్రమంలో వడ్డే శోభనాద్రీశ్వరరావు ప్రధాన వక్తగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ గత మూడు దశాబ్దాలుగా నిర్మాణంలో ఉన్న నీటిపారుదల ప్రాజెక్టులకు నిధులు కేటాయించి సత్వరమే పూర్తిచేయాలని తెలిపారు. నిర్మాణంలో ఉన్న నీటిపారుదల ప్రాజెక్టులకు నిధులు కేటాయించకుండా 80 వేల కోట్లతో పోలవరం - బనకచర్ల భారీ ప్రాజెక్టును రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెరపైకి తీసుకొని వస్తున్నారని, ఇది ఆంధ్రప్రదేశ్ కు గుదిబండగా మారనుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమరావతి రాజధాని పేరుతో 58వేల ఎకరాలు సేకరించి, నేడు మరో 44 వేల ఎకరాల సాగు భూములను రైతుల నుండి తీసుకొని ప్రపంచంలోనే 5వ అతి పెద్ద రాజధానిగా నిర్మించాలని పగటి కలలు కంటుందని, దీనికోసం కనీసం రూ.లక్ష కోట్లు అప్పులు చేయడానికి కూడా సిద్ధంగా ఉందని తెలిపారు. జనచైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి ప్రసంగిస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రగతికి వ్యవసాయరంగ ప్రాధాన్యతే ముఖ్యమని, జల వనరులను సద్వినియోగం చేసుకుని, నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టులను పూర్తి చేస్తే వ్యవసాయ రంగంలో ఉత్పత్తి పెరిగి, సంపద, ఉపాధి అవకాశాలు మెరుగవుతా యన్నారు. ప్రముఖ విద్యా వేత్త డీఏఆర్ సుబ్రహ్మణ్యం మాట్లాడు తూ పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేయడం ద్వారా ఆదాయాన్ని సమకూర్చుకోగలమని, నియోజక వర్గ, జిల్లాస్థాయిల్లో ప్రణాళిక బోర్డులను ఏర్పాటు చేసి ప్రజల భాగ స్వామ్యంతో అభివృద్ధి ప్రణాళికలను రూపొందించి అమలు చేయాలన్నారు. ప్రముఖ వ్యవసాయ శాస్త్రవేత్త ప్రొఫెసర్ ఎన్ వేణుగోపాలరావు ప్రసం గిస్తూ నది పరీవాహక ప్రాంతాలలో వ్యవసాయేతర కార్యక్రమాలు ఉండరాదని ప్రముఖ వ్యవసాయ శాస్త్ర వేత్త ఎంఎస్ స్వామినాథన్ సూచనను ప్రభుత్వాలు పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో మానవత చైర్మన్ పావులూరి రమేష్, దళిత బహుజన ఫ్రంట్ వ్యవస్థాపకుడు కొరివి వినయ్ కుమార్, రాజ్యాంగ చర్చావేదిక కన్వీనర్ అవధానుల హరి తదితరులు పాల్గొని ప్రసంగించారు.

విద్య కోసం విదేశానికి వెళ్లి...

● రోడ్డు ప్రమాదంలో గురజాల వాసి మృతి



నవీన్ (ఫైల్‌ఫోటో)

గురజాలటౌన్, మే 10 (ఆంధ్రజ్యోతి): ఉన్నత విద్యనభ్యసించేందుకు విదేశానికి వెళ్లిన గురజాల వాసి అక్కడ జరిగిన రోడ్డు ప్రమాదంలో మృత్యువాత పడ్డారు. మృతుని కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. గురజాల పట్టణానికి చెందిన నల్ల నవీన్ (26) ఎంబీఏ విద్యనభ్యసించేందుకు 18 నెలల క్రితం సైప్రస్ దేశం వెళ్లారు. అక్కడ విద్యనభ్యసిస్తూనే పార్ట్‌టైం డెలివరీ బాయ్‌గా పనిచేస్తున్నాడు. గత శుక్రవారం రాత్రి డెలివరీ ఇచ్చేందుకు ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా కారు ఢీకొనడంతో తీవ్ర గాయాలపాలై మృతి చెందారు. దీంతో కుటుంబసభ్యులు శోకసంద్రంలో మునిగారు. విషయం తెలుసుకున్న గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు మృతుని కుటుంబసభ్యులతో ఫోన్‌లో మాట్లాడి పరామర్శించారు. నవీన్ భౌతికకాయాన్ని స్వస్థలమైన గురజాలకు తీసుకొచ్చేందుకు ప్రభుత్వంతో మాట్లాడతానని హామీనిచ్చి ధైర్యం చెప్పారు.

సీజీహెచ్‌ఎస్‌కు రేపు సెలవు

గుంటూరు, మే 10(ఆంధ్రజ్యోతి): కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు, పెన్షనర్లకు వైద్య సేవలు అందించే సీజీహెచ్ఎస్ (సెంట్రల్ గవర్నమెంట్ హెల్త్ స్కీమ్) వెల్ నెస్ సెంటర్ కు సోమవారం బుద్ధ పూర్ణిమ సందర్భంగా ప్రభుత్వం సెలవు ప్రకటించిందని సీజీహెచ్ఎస్ గుంటూరు ఇన్‌చార్జి చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ డీ తుకారాం శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

పోలీసులపై మాజీ మంత్రి విడదల రజిని ఆగ్రహం

చిలకలూరిపేట, మే10 (ఆంధ్రజ్యోతి): చిలకలూరిపేట రూరల్ పోలీసులపై మాజీ మంత్రి విడదల రజిని శనివారం మండిపడ్డారు. తన అనుచరుడు శ్రీకాంత్ రెడ్డి అరెస్టుపై ఆమె వైసీపీ సీనియర్ నేతలు పేర్ని నాని, గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి, డైమండ్ బాబు, లేళ్ల అప్పిరెడ్డిలతో కలిసి పట్టణంలోని తన నివాస గృహంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ శ్రీకాంత్ రెడ్డి అరెస్టుకు కారణాలు, కేసు వివరాలు ఇవ్వాలని పదేపదే కోరినా పోలీసులు సమాధానం చెప్పలేదని చెప్పారు. మంత్రిగా, ఎమ్మెల్యేగా వ్యవహరించిన తన పట్ల పోలీసులు చాలా దురుసుగా, అతిగా వ్యవహరించారని ఆమె ఆరోపించారు. ఇప్పటికే తన పైన, తన కుటుంబ సభ్యులపైన అనేక అక్రమ కేసులు బనాయించారని చెప్పారు. తనను చిలకలూరిపేట నియోజకవర్గంలో తిరగనియ్యకుండా ఇబ్బంది పెడుతున్నారని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్రవ్యాప్తంగా వైసీపీ శ్రేణులను అనేక రకాలుగా పోలీసులు వేధిస్తున్నారని చెప్పారు. సమావేశంలో మాట్లాడిన సీనియర్ వైసీపీ నేతలందరూ తమ పార్టీ వారి పట్ల పోలీసులు అనుసరిస్తున్న వైఖరిని ఖండించారు.

డబ్బివ్వకుంటే మా భూములు మాకిప్పించండి

● ఈవో వద్దకు వెళ్తే మరోసారి రావద్దంటున్నారు
● మంత్రి మనోహర్ ఆదేశించినా పట్టించుకోవడంలేదు
● వైకుంఠపురం ఆలయ మాడవీధుల భూ బాధితులు

తెనాలి అర్బన్, మే 10 (ఆంధ్రజ్యోతి): దేవుడి కోసం తక్కువ ధరకే భూములు ఇచ్చాం.. ఇంతవరకు డబ్బులు ఇవ్వలేదు. ఈవో మారగానే ఒప్పందానికీ విలువ లేకుండా పోయింది. మా భూములు ఇప్పించండని మంత్రి మనోహర్‌ను కూడా కలిశాం. ఆయన ఆదేశాలను కూడా దేవదాయశాఖ అధికారులు ఖాతరు చేయడంలేదు.. అంటూ తెనాలిలోని వైకుంఠపురం వేంకటేశ్వరస్వామి మాడవీధులు భూ బాధితులు శనివారం తెనాలిలో జరిగిన విలేకర్ల సమావేశంలో వాపోయారు. మానేపల్లి రవికుమార్, దండా వెంకట సుబ్రహ్మణ్యం, వడ్డే కనకాంబరంతో పాటు మరో 8 మంది రైతులు విలేకర్లతో మాట్లాడుతూ.. వేంకటేశ్వరస్వామివారి రథం తిరిగేందుకు జాగాలేక పోవడంతో 2023లో ఈవోగా ఉన్న తిమ్మానాయుడు ఆలయం చుట్టూ ఉన్న భూ యజమానులతో ఒప్పందం చేసుకున్నారు. మార్కెట్ రేటు గజం రూ.20వేలు ఉంటే రూ.13 వేలకు ఇచ్చేలా ఒప్పందం చేసుకుని ఆరు నెలల్లో నగదు ఇస్తామని లేకుంటే వడ్డీతో చెల్లిస్తామని అందులో ఈవో పేర్కొన్నారు. ఆ ఈవో బదిలీతో పరిహారం ఆగిపోయింది. దీంతో ప్రస్తుత ఈవోను కలిసి గత ఒప్పందం గురించి చెప్తే ఆలయానికి ఆదాయం సరిగా లేదు.. డబ్బు చెల్లించలేమని చెప్పారు. రెండు, మూడు సార్లు కలిసేందుకు ప్రయత్నిస్తే పదేపదే రావద్దు అప్పటి ఈవోనే కలవండి అంటూ తమపై ఆగ్రహం వ్యక్తం చేశారని రైతులు తెలిపారు. దేవుడి కోసం తాము తక్కువ ధరకు భూములు ఇచ్చేందుకు అంగీకరించామని, కానీ మాకు న్యాయం జరగకపోగా అవమానం జరిగిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో మంత్రి ఆదేశాలతో ఈ నెల 7న తహసీల్దార్ కార్యాలయానికి వెళ్లినా ఆలయ అధికారులు మాత్రం రాలేదని రైతులు మానేపల్లి రవికుమార్, దండా వెంకట సుబ్రహ్మణ్యం, వడ్డే కనకాంబరం, మరో 8 మంది తెలిపారు. ఈ పరిస్థితుల్లో మరోసారి మంత్రిని కలసి న్యాయం జరిగేలా చూడాలని వేడుకోవాలని నిర్ణయించుకున్నట్లు వారు తెలిపారు.

జిల్లా, ప్రాంతీయ ఆసుపత్రుల్లో జన ఔషధి దుకాణాలు!

● 15 శాతం మార్జిన్‌తో రోగులకు మందుల విక్రయాలు
● నిర్వహణ బాధ్యత ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీకి
● అనుమతించిన ఆరోగ్య శాఖ ఉన్నతాధికారులు

గుంటూరు మెడికల్, మే 10 (ఆంధ్రజ్యోతి): ఉమ్మడి గుంటూరు జిల్లాలో జిల్లా హెడ్ క్వార్టర్ హాస్పిటల్స్‌తో పాటు ప్రాంతీయ వైద్యశాలల్లో కొత్తగా జన ఔషధి మందుల దుకాణాలు రోగులకు అందుబాట్లోకి తేవాలని ప్రభుత్వం నిర్ణయించింది. ప్రభుత్వ ఆసుపత్రుల కొచ్చే రోగులకు వీటివల్ల తక్కువ ధరలకే నాణ్యమైన జనరిక్ మందులు లభిస్తాయి. ప్రధానమంత్రి భారతీయ జన ఔషధి పరియోజన పథకం కింద ఈ దుకాణాలను ఏర్పాటు చేస్తారు. దుకాణాల నిర్వ హణ బాధ్యతలను లాభాపేక్షలేని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీకి అప్ప గించాలని వైద్య ఆరోగ్య శాఖ ఉన్నతాధికారులు తీర్మానించారు. ఇండి యన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లాస్థాయి బ్రాంచ్‌లకు కలెక్టర్లు చైర్మన్లుగా ఉంటారు. ప్రస్తుతం గుంటూరు ప్రభుత్వ సమగ్రా స్పత్రిలో ప్రస్తుతం రెండు జనరిక్ మెడికల్ షాపులు నిర్వహిస్తున్నారు. స్వయం సహా యక బృందాలు, జిల్లా మహిళా సమాఖ్య ద్వారా కొన్ని చోట్ల ఈ దుకా ణాలు నడుస్తున్నా ప్రైవేటు వ్యక్తులు వీటి అజమాయిషీ చేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో రెడ్‌క్రాస్ సొసైటీకి మందుల దుకాణాల బాధ్యతలు అప్పగించేందుకు ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలిసింది.

లోపాలను సరిదిద్ది..

జనరిక్ మందుల తయారీ, వాటి ధరలను నిర్ణయించడంలోని లోపాల్ని ఉపయోగించుకుని ప్రస్తుతం అమ్మకందారులు రోగులకు అధిక ధరలకు విక్రయిస్తున్నారు. కొన్ని సందర్భాల్లో అధిక ధరలకు మందుల ఎంఆర్‌పీలు ముద్రించి, వీటిపై 50 నుండి 600 శాతం మేరకు లాభాలను ఆర్జిస్తున్నారు. అధిక లాభార్జనను నిరోధించడంతో పాటు ప్రిస్క్రిప్షన్ లేకుండా మందుల అమ్మకాలను నిరోధించే తప్పనిసరి బిల్లింగ్ వ్యవస్థ అమలులో లేదు. ఇది రిటైల్ వ్యాపారులకు అనుకూలంగా మారింది. వారు తమ ఇష్టానుసారం డిస్కౌంట్లను అందిస్తున్నారు. అవసరమైన జనరిక్ ఔషధాలలో 30 శాతం నుంచి 40 శాతం వరకు మాత్రమే అందుబాటులో ఉంచుతున్నారు. దీనిని దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం ప్రత్యేక నియంత్రణ చర్యలు చేపట్టింది. జెనెరిక్ మందులపై 15 శాతం మార్జిన్‌తో మాత్రమే జన ఔషధి కేంద్రాలు విక్రయిం చా లి. ఇది రోగులకు భారీగా ప్రయోజనం చేకూరుస్తుంది. ప్రతి అమ్మ కా న్ని కేంద్ర ప్రభుత్వం అభివృద్ధి చేసిన ప్రత్యేక సాఫ్ట్‌వేర్‌లో నమోదు చేయాలి. తద్వారా రిటైలర్లు జనరిక్ ఔషధాల అమ్మకపు ధరలను మార్చటానికి వీలుండదు. అరుదైన సందర్భాలలో తప్ప జన ఔషధి దుకాణదారులు ఖరీదైన బ్రాండెడ్ మందులను విక్రయించకూడదు. సంబంధిత అధికారుల ఆమోదంతో కొన్ని వ్యాధులకు జనరిక్ మందులు అందుబాటులో లేనప్పుడు మాత్రమే బ్రాండెడ్ మందులను విక్రయించాలని స్పష్టం చేశారు.

తెనాలిలో రౌడీయిజాన్ని రూపుమాపుతాం..!

◆ రౌడీషీటర్ల ఇంటికి నేరుగా వెళ్లిన ఎస్పీ ◆ నేరప్రవృత్తిని కొనసాగిస్తే నగర బహిష్కరణ ◆ ఎస్పీ సతీష్‌కుమార్



రౌడీషీటర్‌తో మాట్లాడుతున్న గుంటూరు జిల్లా ఎస్పీ సతీష్‌కుమార్

తెనాలిరూరల్,మే10 (ఆంధ్రజ్యోతి): గతంలో తెనాలిలో పెట్రేగిన రౌడీ యిజాన్ని పూర్తిస్థాయిలో రూపుమాపుతామని గుండా గిరికి పాల్పడాలంటే నేరస్తులకు వణుకుపుట్టేలా ఉక్కుపాదం మోపుతామని జిల్లా ఎస్పీ సతీష్‌కుమార్ చెప్పారు. శనివారం తెనాలి విచ్చేసిన ఎస్పీ నేరుగా రౌడీషీటర్ల ఇళ్ల వద్దకు వెళ్లి వారి కుటుంబసభ్యుల యోగక్షేమాలతో పాటు జీవన విధానం, సత్ప్రవర్తనతో మెలుగుతున్నారా..లేదా వంటి పలు విషయాలపై ఆరా తీశారు. నేర ప్రవృతిని విడనాడి ప్రశాంత జీవితం గడపాలని, రాత్రి 8గంటల లోపు ఇళ్లకు వచ్చి బయటకు వెళ్లకుండా ఉండాలని సూచించారు. నిరం తరం పోలీసుల నిఘా ఉంటుందని ఏమాత్రం చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నట్లు అనుమానం వచ్చినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అనంతరం ఎస్పీ సతీష్ కుమార్ మీడియాతో మాట్లాడారు. తెనాలి ప్రాంతంలో సమస్యాత్మక ప్రాంతాలపై ప్రత్యేక దృష్టిపెట్టామన్నారు. ఇటీవల నేరాలకు పాల్పడిన ప్రాంతాలను, రౌడీషీటర్ల స్థితిగతులను తెలుసుకోవడం జరిగిందన్నారు. గతంతో పోల్చుకుంటే తెనాలిలో క్రైం రేటు తగ్గుముఖం పట్టిందన్నారు. అందుకు ప్రధానంగా రౌడీషీటర్లపై నిరంతర నిఘా ఉంచడంతో పాటు వారికి ఎప్పటికప్పుడు కౌన్సిలింగ్ ఇస్తున్నామన్నారు. నేర ప్రవృత్తి మానకుంటే జరిగే పరిణామాలను వారికి వివరిస్తూ వారిలో మార్పు కోసం ప్రయత్నిస్తున్నామన్నారు. రౌడీషీటర్లపై ఉన్న కేసులపై ప్రత్యేక దృష్టిసారించామన్నారు. నేర ప్రవృత్తిలో మార్పురాని పలువురు రౌడీషీటర్లపై ఇప్పటికే పీడీ యాక్టు పెట్టడం జరిగిందన్నారు. మండల ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్ ముందు రౌడీషీటర్ల ప్రవర్తనను బట్టి వారిపై రూ. ఐదు లక్షలకు బైండవర్ చేయడం జరుగుతుందని, కట్టలేని పక్షంలో జైలుకు వెళ్లాల్సి ఉంటుందని.. ఇప్పటికే ఒక రౌడీషీటర్‌కు జైలుశిక్ష పడిందన్నారు. రాబోయే రోజుల్లో రౌడీషీటర్లపై నగర బహిష్కరణ కూడా అమలు చేయబోతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ జనార్ధన్‌రావు, ఎస్ఐలు, సీఐలు ఇతర పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర

● విజయవాడ జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గుడ్డు ధర రూ.5.00 ● నెక్ విజయవాడ ఆఫీస్ ఫోన్: 74165 82559

బ్రాయిలర్ ధరలు

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్

బ్రాయిలర్ బర్డ్ (కిలో)	133, 142, 153
చికెన్ విత్ స్కిన్(కిలో)	254.00
చికెన్ స్కిన్ లెస్(కిలో)	264.00

రిమాండ్ ఖైదీని పట్టుకున్న పోలీసులు

గురజాలటౌన్, మే 10 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని సబ్‌జైల్‌లో ఉన్న రిమాండ్ ఖైదీ షేక్ జిలానీని వాయిదా నిమిత్తం శుక్రవారం దాచేపల్లి పోలీసులు సబ్‌జైల్ నుంచి కోర్టుకు తీసుకెళ్లారు. కోర్టు ప్రాంగణంలో కళ్లుగప్పి జిలానీ మధ్యాహ్న సమయంలో తప్పించుకున్నాడు. జిలానీ ఫోన్ వినియోగిస్తున్నట్లు తెలుసుకున్న పోలీసులు ఆ ఫోన్ నంబరు ద్వారా దాచేపల్లి సమీపంలో అదుపులోకి తీసుకున్నారు. అర్ధరాత్రి 2 గంటల సమయంలో ఖైదీని సబ్‌జైల్‌కు తీసుకొచ్చినట్లు సబ్‌జైల్ సూపరింటెండెంట్ అచ్చినాయుడు తెలిపారు.

గుంటూరు సిటీ వార్తలు

• గుంటూరు తూర్పు • పశ్చిమ



మాట్లాడుతున్న జయరాజ్, వేదికపై ప్రత్యూష సుబ్బారావు తదితరులు

బుద్ధ, అంబేద్కర్ ఆలోచనల ఆచరణతోనే అసమానతలు లేని సమాజం

● ప్రజాకవి జయరాజ్

గుంటూరు(తూర్పు), మే 10 (ఆంధ్రజ్యోతి) : గౌతమ బుద్ధుడు, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆలోచనల ఆచరణతోనే అసమానతలు లేని నవీన సమాజం ఏర్పడుతుందని ప్రజాకవి జయరాజ్ అన్నారు. స్థానిక బ్రాడీపేట, ఎల్ఈఎం మైదానంలో శనివారం ఎని లేషన్ ఆఫ్ కాస్ట్ ఫ్యూషన్ (ఏ సీఎఫ్), ఆంధ్రప్రదేశ్ కుల రహిత సమాజం ఆధ్వర్యంలో భారత రాజ్యాంగం సాధించిన ప్రగతి, అమలు తీరు, బహుజన వారియర్స్ జీవిత చరిత్రలు, భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రచనలు, ప్రసంగాలు(17 సంపుటాలు) అంశాలపై విద్యార్థులకు పరీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బహుజనులు బుద్ధిజం మీద మరింత సాధికారిక సాధించాల్సిన అవసరం ఉన్నదన్నారు. ఏఎన్‌యూ బుద్ధిస్ట్ అంబేద్కర్ స్టడీ సర్కిల్ ప్రొఫెసర్ చల్లపల్లి స్వరూపరాణి మాట్లాడుతూ బుద్ధుని నైతికత ఆలోచన బోధనలను ఆచరించిన జ్యోతిబాపూలే, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ యువతరానికి ఆదర్శమన్నారు. బౌద్ధ విజ్ఞానం విశ్వజనమైనదని, అష్టాంగ మార్గం ద్వారా మానవుడు ఎలా జీవించాలో బోధించారన్నారు. సభకు అధ్యక్షత వహించిన డాక్టర్ ప్రత్యూష సుబ్బారావు మాట్లాడుతూ రాజ్యాంగాన్ని కాపాడుకోలేకపోతే బహుజనుల జీవితాలు దుర్భరంగా మారుతాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో బీపీ మండల్ మహాసేన డాక్టర్ ఆలా వెంకటేశ్వర్లు, ఏ.గవర్రాజు, కేకే బోధి, డి.రత్నప్రదీప్, దేవరకొండ వెంకటేశ్వర్లు, అబ్రహం లింకన్, విశ్రాంత డీఎస్పీ పి.రవికుమార్, రజిని, అల్లాడి దేవకుమార్ తదితరులు పాల్గొన్నారు.

అమరావతిలో సినీ పరిశ్రమను ఏర్పాటు చేయాలి

● సినీ దర్శకుడు దిలీప్ రాజా



మాట్లాడుతున్న దిలీప్ రాజా

గుంటూరు(తూర్పు), మే 10(ఆంధ్రజ్యోతి): ఆంధ్రప్రదేశ్ రాజధానిలో సినీపరిశ్రమను ఏర్పాటు చేసి, అభివృద్ధి చేయాలని మూవీ ఆర్టిస్టుల అసోసియేషన్ ఆంధ్రప్రదేశ్-24 విభాగాల యూనియన్ వ్యవస్థాపకుడు, సినీదర్శకుడు దిలీప్ రాజా అన్నారు. స్థానిక అరండల్‌పేటలోని ఓ హోటల్లో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అమరావతిలోనే సినిమాల చిత్రీకరణకు స్టూడియోల నిర్మాణం చేపట్టాలని అన్నారు. ప్రభుత్వమే స్టూడియోలను నిర్మించి నిర్మాతలకు అద్దెకు ఇవ్వాలని, దీంతో అమరావతికి దశల వారిగా పరిశ్రమ తరలివచ్చే అవకాశాలున్నాయని సూచించారు. ఎన్టీఆర్ ఫిలింనగర్ పేరుతో వంద ఎకరాల్లో అత్యున్నత సాంకేతిక పరిజ్ఞానంతో స్టూడియోలను నిర్మించాలన్నారు. ఔత్సాహిక నిర్మాణ సంస్థలకు ప్రభుత్వ ధరకే తిరుపతి, లంబసింగి, అరకులోయ, రాజమండ్రిలో భూములు కేటాయించాలని కోరారు. త్వరలోనే ముఖ్యమంత్రిని కలిసి సినీ పరిశ్రమ అభివృద్ధిపై చర్చిస్తామని అన్నారు.

లేబర్ కోడ్‌లను రద్దు చేసే పోరాటం

గుంటూరు(తూర్పు), మే 10(ఆంధ్రజ్యోతి): లేబర్ కోడ్‌లను రద్దు చేసేంత వరకు పోరాటం ఆగదని ఏఐటీయూసీ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు వెలుగూరి రాధాకృష్ణమూర్తి స్పష్టం చేశారు. స్థానిక కొత్తపేట, మల్లయ్య లింగం భవన్‌లో శనివారం కేంద్ర కార్మిక సంఘాల ఆధ్వర్యంలో సీఐటీయూ, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు లక్ష్మణరావు, అకిటి అరుణ్‌కుమార్ అధ్యక్షతన జరిగిన కార్మిక సదస్సులో ఆయన ప్రసంగించారు. మే 20న జరిగే సమ్మెను జయప్రదం చేయాలని కోరారు. సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి రమాదేవి, ఏపీఎఫ్‌టీయూ జిల్లా నాయకుడు మేకల రవి మాట్లాడుతూ సమ్మె సన్నద్ధంలో భాగంగా 12, 13వ తేదీలలో వాణిజ్య, వర్తక సంఘాలకు సమ్మె నోటీసులు అందిస్తూ సహకారం కోరుతామని, 14, 15 తేదీలలో ఆటోల ద్వారా గ్రామ, గ్రామాన ప్రచారం నిర్వహిస్తామని, 17, 18 తేదీలలో బైక్ ర్యాలీల ద్వారా ప్రజలకు సమ్మె ప్రాధాన్యత తెలియజేస్తామని వివరించారు. సమావేశంలో ప్రజా సంఘాల నాయకులు కృష్ణ, పవన్, మేడ హనుమంతరావు, దండా లక్ష్మీనారాయణ, కిషోర్, గంటా నాగేశ్వరరావు, సలీం, రావుల అంజిబాబు తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగ ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలి

గుంటూరు(తూర్పు), మే 10 (ఆంధ్రజ్యోతి) : ప్రభుత్వం చేపట్టిన బదిలీలలో దివ్యాంగ ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని శారీరక దివ్యాంగ ఉద్యోగుల సంక్షేమ సంఘ రాష్ట్ర అధ్యక్షుడు ఎల్లయ్య కోరారు. స్థానిక రెవెన్యూ కల్యాణ మండపంలో శనివారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ చట్టంలో ఉన్న అంశాలను పరిశీలించి 40 శాతం వైకల్యం ఉన్న ప్రతి దివ్యాంగ ఉపాధ్యాయులను ప్రాధాన్యత కేటగిరీలో చేర్చి బదిలీలు చేయాలన్నారు. 70 శాతం పైబడిన వారిని సాధారణ బదిలీల నుంచి మినహాయించాలని, ఒకవేళ వారు కోరుకుంటే మొదటి ప్రాధాన్యత వారికే ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. 2025 రూపొందించిన ఉపాధ్యాయ బదిలీ చట్టాన్ని ప్రభుత్వం జోక్యం చేసుకొని ఇబ్బందిగా ఉన్న అంశాలను తొలగించాలని కోరారు. దీనిపై హైకోర్టు స్పందించడం అభినందనీయమని అన్నారు. తుది తీర్పు దివ్యాంగ ఉపాధ్యాయులకు అనుకూలంగా వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బాలరాజు, లక్ష్మీనారాయణ, శివ నాగేంద్ర, పెద్దయ్య, చంద్రశేఖర్ తదితరులు ఉన్నారు.

మాదక ద్రవ్యాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

● నగరంలో ర్యాలీ నిర్వహించిన ఎక్సైజ్ శాఖ అధికారులు

గుంటూరు కార్పొరేషన్, మే 10 (ఆంధ్రజ్యోతి): మాదక ద్రవ్యాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని గుంటూరు ఎక్సైజ్ శాఖ అసిస్టెంట్ సూపరింటెండెంట్ ఈ.మారయ్య బాబు తెలిపారు. గుంటూరు నగరంలో మాదకద్రవ్యాల పట్ల ప్రజల అప్రమత్తంగా ఉండాలని తెలియజేస్తూ శనివారం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మారయ్య బాబు మాట్లాడుతూ ప్రమాదకరమైన మాదకద్రవ్యాలను ప్రజల వినియోగించ కూడదన్నారు. ముఖ్యంగా యువత వీటికి బానిస కాకూడదని ఆయన సూచించారు. మాదక ద్రవ్యాలకు అలవాటు పడితే జీవితం నాశనం అయిపోతుందని, అన్ని విధాల అనారోగ్య సమస్యలను కొనితెచ్చుకున్నట్టు అవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ శాఖ సీఐలు లత (వన్ టౌన్), యశోదరా దేవి(టూ టౌన్), ఎస్ఐలు పాల్గొన్నారు.



మాదక ద్రవ్యాలపై ర్యాలీ నిర్వహిస్తున్న ఎక్సైజ్ శాఖ అధికారులు

పది విద్యార్థులకు యూటీఎఫ్ సత్కారం

గుంటూరు (విద్య) మే 10 (ఆంధ్రజ్యోతి) : పదవ తరగతిలో పాఠశాల స్థాయిలో అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను యూటీఎఫ్ నాయకులు శనివారం సత్కరించారు. విద్యార్థుల గృహాలను యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.వెంకటేశ్వర్లు, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు యు.రాజశేఖరరావు, ఎం.కళాధర్ తదితరులు సందర్శించారు. ప్రత్తిపాడు మండలంలోని కోయవారిపాలెం, తిక్కిరెడ్డిపాలెం, ప్రత్తిపాడు, మల్లాయపాలెం, వంగీపురం, గొట్టిపాడు, చిన్నకోండ్రుపాడు, యనమదల గ్రామంలో పర్యటించి స్కూల్ ఫస్ట్ వచ్చిన విద్యార్థులను సత్కరించారు.. ప్రైవేటు పాఠశాలల పిల్లల మార్కులకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో ఫస్ట్ ర్యాంకు సాధించడం హర్షనీయమని రాష్ట్ర అధ్యక్షుడు వెంకటేశ్వర్లు అన్నారు కార్యక్రమంలో రాష్ట్ర ప్రచురణల కమిటీ చైర్మన్ ఎం.హనుమంతరావు, రాష్ట్ర కార్యదర్శి మనోహర్, జిల్లా కార్యదర్శులు ఎండి షకీలా బేగం, కే.ప్రేమ్ కుమార్, ఎం.గోవిందు, మండల అధ్యక్షుడు రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి పైపులైన్‌లకు భారీగా లీకులు

● నగరంలో వృథాగా పోతున్న నీరు



కాకాని రోడ్డులోని వాసవి నగర్ అడ్డరోడ్డు సమీపంలో ఏర్పడ్డ లీకు



ముత్యాల రెడ్డి నగర్‌లో..

గుంటూరు కార్పొరేషన్, మే 10 (ఆంధ్రజ్యోతి): నగరంలో తాగునీటి ప్రధాన పైప్ లైన్లపై లీకులు ఏర్పడుతున్నాయి... ఓ పక్క అధికారులు లీకు లకు మరమ్మతులు చేస్తూనే ఉంటారు... మరోపక్క లీకులు ఏర్పడుతూనే ఉంటాయి... నగరంలో ప్రధాన పైప్ లైనులపై ఏర్పడే లీకులకు శాశ్వతంగా మరమ్మతులు చేపట్టటం లేదు... అరకొరగా పూర్తి చేసి వాటిని వది లేయడంతో తిరిగి లీక్ అవుతూనే ఉన్నాయి. వాస్తవానికి లీకుల ద్వారా భారీగా డబ్బులు దోపిడీ చేస్తున్నారు అధికారులు. లీకుల మరమ్మతుల పేరిట భారీగా బిల్లు పెట్టుకొని డబ్బులు డ్రా చేస్తున్నట్టు తెలుస్తుంది. నగరంలో అనేక ప్రాంతాల్లో ప్రధాన పైపు లైను పై లీక్‌లు ఏర్పడుతున్నాయి. పెదకాకాని రోడ్డులోని వాసవి నగర్ అడ్డరోడ్డు వద్ద ప్రధాన త్రాగునీటి లైన్‌పై లీక్ ఏర్పడింది... కొద్దికా లం క్రితం ఏర్పడిన లీకు ద్వారా తాగునీరు వృధాగా పోతుంది. కొరిటెపాడు వాకింగ్ ట్రాక్‌లో పైప్‌లైన్‌కు మరమ్మతులు చేప ట్టకుండా కొద్దిరోజులుగా వది లేశారు. దీంతో నీరు వదిలినప్పుడల్లా వృధాగాపో తుంది. అదేవిధంగా కొరిటెపాడు మహాప్రస్థానం సమీపంలోని ముత్యాల రెడ్డి నగర్ లో ఏర్పడ్డ లీక్ వల్ల తరచుగా నీరు వృధాగా పోతుంది. కొరటిపాడు లైబ్రరీ సెంటర్ నుండి హనుమయ్య నగర్ వెళ్లే ప్రధాన రహదారిపై అనేకచోట్ల లీక్ ఏర్పడ్డాయి. నగరంలోని శ్రీనగర్, వసంత రాయపురం, శారదా కాలనీ, నెహ్రూనగర్, పాత గుంటూరులోని అనేక ప్రాంతాల్లో పైప్ లైన్లకు లీకులు ఏర్పడ్డాయి. లీకులకు శాశ్వతంగా మరమ్మతులు చేపట్టకుండా... అధికారులు తాత్కాలికమైన పనులతో సరిపెడుతున్నారు. దీంతో అనేక ప్రాంతాల్లో లీకులకు మరమ్మతులు చేపట్టిన వెంటనే మరలా లీకులవుతున్నాయి.

పైప్‌లైన్లకు లీకులు ఏర్పడటం వల్ల తాగునీరు వృధాగా పోతుంది. గుంటూరు నగరానికి తాగునీరు ప్రధానంగా తక్కెళ్ళపాడు సమీపంలోని గుంటూరు ఛానల్ నుంచి వస్తుంది. నగరంలో ఉన్న 10 లక్షల జనాభాకు మేజర్‌గా తక్కెళ్ళపాడు నుంచి నీరు వస్తుంది. సంగం జాగర్లమూడి నుంచి, వంకాయలపాడు మేజర్ కెనాల్ ద్వారా వెంగళాయపాలెం నుంచి ఐదు శాతం నీరు వస్తుంది. అంటే గుంటూరు నగరానికి గ్రావిటీ ద్వారా తాగునీరు రాదు. అవకాశం లేదు. ఎంతో విద్యుత్, శ్రమ వెచ్చిస్తే కానీ గుంటూరు నగరానికి తాగునీరు వస్తుంది. ఇంతటి శ్రమతో కూడుకున్న తాగునీటిని పైప్ లైన్ లీకుల ద్వారా వృధాగా పోయేట్టు చేస్తున్నారు. తాగునీరు వృధాగా పోవడం వల్ల ప్రజలకు అందాల్సిన 145 ఎంఎల్డి వాటర్ అందటం లేదు.

అదే ప్రాంతాల్లో అనేక పర్యాయాలు లీకులు

నగరంలో ఒకే ప్రాంతంలో తరచుగా లీక్కులు ఏర్పడుతున్నా యి. వసంతరాయపురం, శ్రీనగర్, కొరిటెపాడు, కాకాని రోడ్డు ప్రాంతాల్లో పైప్‌లైన్‌ల లీకులకు అనేక పర్యాయాలు ఒకే చోట లీక్‌లు ఏర్పడుతున్నాయి. వాటికి తాత్కాలికంగా మరమ్మతులు చేపడుతున్నారే తప్ప శాశ్వతంగా పరిష్కారం అయ్యే విధంగా లీకులు అరికట్టలేకపోతున్నారు. అందుకు ప్రధాన కారణం తరచుగా పైప్‌లైన్‌లో లీకుల పేరిట భారీగా బిల్లులు చేసుకునే అవకాశం ఉండటమే కారణంగా తెలుస్తుంది.

శాశ్వతంగా లీకులకు మరమ్మతులు చేయాలి



కొరిటెపాడు వాకింగ్ ట్రాక్‌లో పైప్‌లైన్‌కి ఏర్పడ్డ లీకులు

నగరంలో తరచుగా ఏర్పడే లీకులకు శాశ్వతంగా మరమ్మతులు చేయాల్సి ఉంది. ఆ దిశగా ఇంజనీరింగ్ ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాల్సి ఉంది. ఒకచోట పైప్ లైన్‌కు లీక్ ఏర్పడితే అక్కడ మరమ్మతులు నిర్వహిస్తే.... మరి కొంతకాలం పాటు అక్కడ లీకు రాకూడదు. ఆ విధంగా శాశ్వత ప్రాతిపదికన లీకులకు పనులు చేస్తే తప్ప నగర ప్రజలకు క్షేత్రస్థాయిలో తాగునీరు అందదు. ఆ దిశగా ఇంజనీరింగ్ ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుకుంటున్నారు.



ప్రేక్షకులతో మాట్లాడుతున్న హీరోయిన్ సమంత

శుభం సినిమా విజయవంతం చేసినందుకు కృతజ్ఞతలు

● హీరోయిన్, నిర్మాత సమంత

గుంటూరు(తూర్పు), మే 10 (ఆంధ్రజ్యోతి) : శుభం సినిమాను ఆదరించి విజయవంతం చేసిన ప్రేక్షకులకు ప్రముఖ హీరోయిన్, ఆ సినిమా నిర్మాత సమంత కృతజ్ఞతలు తెలిపారు. విజయ యాత్రలో భాగంగా శనివారం స్థానిక నగరంపాలెం, ఫినిక్స్‌మాల్‌కు ఆమె విచ్చేసి ప్రేక్షకులను పలకరించారు. నిర్మాణ రంగంలో తొలిసారి అడుగుపెట్టిన నాకు అఖండ విజయాన్ని ఇచ్చారని ఆనందాన్ని వ్యక్తం చేశారు. సినిమాలో మొత్తం నటీనటులు కొత్త వారేనని, వారిని ఆదరించాలని కోరారు. మా సంస్థలో రాబోయే సినిమాలు వినోదాన్ని పంచుతాయని చెప్పారు. సమంతను చూసేందుకు ప్రేక్షకులు పెద్ద ఎత్తున తరలి వచ్చారు. ఆమెతో సెల్ఫీ తీసుకునేందుకు అభిమానులు ఆసక్తి చూపించారు. ఈ కార్యక్రమంలో సినిమా యూనిట్, ఫినిక్స్ మాల్ యాజమాన్యం, సురేష్ మూవీస్ మేనేజర్ మాదల రత్తయ్య చౌదరి, ఈవీవీ కళా వాహిని అధ్యక్షుడు వెచ్చా కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌రోల్‌మెంట్‌కు అనుగుణంగా ఉపాధ్యాయుల్ని నియమించాలి

గుంటూరు(విద్య), మే 10 (ఆంధ్రజ్యోతి): ఉపాధ్యాయుల రేషనలైజేషన్‌కు కటాఫ్ తేదీ ఏప్రిల్ నెల వరకు తీసుకోవాలని, గత ఏప్రిల్ నెలలో డ్రాప్ ఔట్స్‌ను చేర్పించడం వలన విద్యార్థులు రోల్ పెరిగిన పాఠశాలలకు ఎక్కువ పోస్టులు మంజూరవుతాయని నోబుల్ టీచర్స్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు విజ్ఞప్తి చేశారు. ఈమేరకు శనివారం పాఠశాల విద్య కమిషనర్ విజయరామరాజుకు వినతి పత్రం అందజేశారు. ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయ, విద్యార్థి నిష్పత్తి 1:40 గా తీసుకోవాలని, గత మార్చి నెలలో 10వ తరగతి పరీక్షలు నిర్వహణ నిధులు మంజూరు చేయాలని వినతి పత్రం సమర్పించినట్లు నోబుల్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కొండూరు శ్రీనివాసరాజు, బొనిగల హైమారావు విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా మూల్యాంకన విధుల్లో పాల్గొన్న ఉపాధ్యాయులకు రెమ్యూనరేషన్ మంజూరు చేయాలని కోరారు.

ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

గుంటూరు మెడికల్, మే 10 (ఆంధ్రజ్యోతి): ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ శనక్కాయల రాజకుమారి కోరారు. పొన్నూరు నియోజకవర్గ పరిధిలోని వేజెండ్ల గ్రామం కృష్ణ మందిర్ గురునాథ్ హోటల్ దగ్గర శనివారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరంలో ఆమె ప్రసంగించారు. ఈ వేసవిలో అధిక ఎండలను దృష్టిలో ఉంచుకొని గర్భిణులు, బాలింతలు, పసికందులను జాగ్రత్తగా సంరక్షించాలని డాక్టర్ రాజకుమారి సూచించారు. సుఖ ప్రసవం అయ్యేందుకు గర్భిణులు చేయాల్సిన పలు రకాల వ్యాయామాలను ఆమె వివరించారు. అదేవిధంగా ప్రసవం అనంతరం తీసుకోవాల్సిన వ్యాక్సిన్‌లు, ఆహార నియమాలను డాక్టర్ రాజకుమారి వివరించారు. అనంతరం జరిగిన ఉచిత వైద్యశిబిరంలో డాక్టర్ రాజకుమారితో పాటు డాక్టర్ శిరీష, డాక్టర్ సిరి తదితరులు రోగులకు వైద్యసేవలు అందించారు. అహల్య ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ఉచిత వైద్య శిబిరంలో 250 మంది వైద్యసేవలు పొందారు. వీరందరికీ ఉచితంగా మందులు కూడా అందజేశారు.

అలరించిన వాగ్గేయకారుల కీర్తనల గానం

గుంటూరు (తూర్పు), మే 10 (ఆంధ్రజ్యోతి): స్థానిక బృందావన్ గార్డెన్స్ శ్రీ వేంకటేశ్వరస్వామి వారి దేవాలయ ప్రాంగణం అన్నమయ్య కళావేదికపై గరిమెళ్ళ బాలకృష్ణప్రసాద్ స్మృత్యాంజలి కీర్తనల గానం కార్యక్రమం జరిగింది. తొలుత ఆలయ కమిటీ అధ్యక్షుడు సీహెచ్ మస్తానయ్య, సహాయ కార్యదర్శి ఊటుకూరి నాగేశ్వరరావు జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. చింతలపాటి రమాగోపాలకృష్ణ, పావని, నాగలక్ష్మిలు తమ గాత్ర ధారణలో నమిత దేవభజే, నరులాలా నేడువో నారసింహ జయంతి, వేదములే నీనివాసమట, వాడవో ప్రహ్లాదవరదుడు, అనిశము తలచరో అహోబిలం వంటి కీర్తనలు శ్రావ్యంగా పాడి ఆహూతులను అలరించారు. వయొలిన్‌పై గోవర్ధనరావు, మృదంగంపై జగన్మోహిని చక్కటి వాయిద్య సహకారం అందించారు.



అన్నమయ్య కీర్తనలను ఆలపిస్తున్న వాగ్గేయకారులు

జవాన్ మురళీనాయక్ త్యాగాన్ని దేశం మరవదు : ఆళ్ల

గుంటూరు మెడికల్, మే 10 (ఆంధ్రజ్యోతి): ఆపరేషన్ సిందూర్‌లో భాగంగా జమ్ముకాశ్మీర్‌లో జరిగిన యుద్ధంలో నేలకొరిగిన వీర జవాన్ మురళీనాయక్ ప్రాణ త్యాగాన్ని దేశం ఎన్నటికీ మరవదని జనసేన పార్టీ జిల్లా అధికార ప్రతినిధి ఆళ్ల హరి తెలిపారు. శ్రీనివాసరావుతోటలోని రామనామ క్షేత్రం దగ్గర గల భారత మాత విగ్రహం వద్ద జవాన్ మురళీ నాయక్ చిత్రపటానికి శనివారం కూటమి నాయకులు నివాళులర్పించారు. ఈ సందర్భంగా హరి మాట్లాడుతూ మురళీ నాయక్ లాంటి దేశభక్తుడికి జన్మనిచ్చిన శ్రీరామ్ నాయక్, జ్యోతి బాయ్‌లకు యావత్ దేశం అండగా నిలుస్తుందన్నారు. ఆపరేషన్ సింధూర్‌కు దేశ ప్రజల నుంచి సంపూర్ణ మద్దతు లభిస్తుందన్నారు. ఉగ్రవాదులను తుద ముట్టించే వరకు భారత ప్రభుత్వం విశ్రమించదని ఆయన తెలిపారు. కార్యక్రమంలో కూటమి నేతలు జూపూడి భవానీ, విమలాదేవి, వడ్డే సుబ్బారావు, నండూరి స్వామి, బాలాజీ, చింతకాయల సాయి, రమేష్, గోవింద్, శివన్నారాయణ, బద్రినారాయణ, ఇల్లా చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

మురళీ నాయక్‌ను దేశం మరువదు : ధారూ నాయక్

గుంటూరు, మే 10 (ఆంధ్రజ్యోతి) : భరతమాత ముద్దుబిడ్డ మురళీ నాయక్‌ను దేశం మరువదని టీడీపీ ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు ఎం ధారూ నాయక్ అన్నారు. ఈ మేరకు శనివారం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ సింధూర్ ఆపరేషన్ పాకిస్తాన్ -భారతదేశం యుద్ధంలో వీర మరణం పొందిన జవాన్ ఏపీలోని సత్యసాయి జిల్లా గోరంట్ల మండలం కల్లి తండాకు చెందిన గిరిజన ముద్దు బిడ్డ ఎం.మురళి నాయక్ ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేసారు. ఆయన మరణం ఎప్పటికీ వృధా కాదని, యావత్ భారత దేశంలో ఉన్న జనాభా మురళి నాయక్‌ను తలుచుకుంటూ ఆయన ధైర్య సాహసాలను కొనియాడుతోందన్నారు. దేశం కోసం ఒక గిరిజన జాతి ముద్దుబిడ్డ ప్రాణాలర్పించారన్నారు. యావత్ భారత జాతి తరపున మురళి నాయక్ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

ఆక్రమణలు తొలగించిన ఈస్ట్ ట్రాఫిక్ పోలీసులు

గుంటూరు, మే 10 (ఆంధ్రజ్యోతి) : నగరంలో రోడ్డు ప్రమాదాల నివారణ, ట్రాఫిక్ అంతరాయాలను అరికట్టేందుకు ఈస్ట్ ట్రాఫిక్ పోలీసులు చర్యలు చేపట్టారు. దీనిలో భాగంగా శనివారం ఈస్ట్ ట్రాఫిక్ స్టేషన్ పరిధిలోని ఆర్టీసీ బస్టాండ్, ఎన్టీఆర్ విగ్రహం సమీపంలోని అన్న క్యాంటీన్, బీఆర్ స్టేడియం చుట్టుపక్కల, కోడిగుడ్డు సత్రం, కింగ్స్ హోటల్, సౌత్ ఇండియా షాపింగ్ మాల్ తదితర ప్రదేశాల్లో ఆక్రమణలను తొలగించారు. ఆయా రోడ్లలో ఉన్న తోపుడుబండ్ల వ్యాపారస్తులు రోడ్లమీద వ్యాపారం చేయటం వల్ల ట్రాఫిక్ అంతరాయం, రోడ్డు ప్రమాదాలకు కారణం అవుతుండటంతో ట్రాఫిక్ పోలీసులు వాటిపై దృష్టి సారించారు. దీనిలో భాగంగా ఈస్ట్ ట్రాఫిక్ సీఐ ఏ.అశోక్ కుమార్ ట్రాఫిక్ సిబ్బందితో కలసి ఆయా ప్రాంతాలలోని తోపుడు బండ్ల వ్యాపారస్తులకు కౌన్సెలింగ్ ఇచ్చి వారిని రోడ్ల మీద నుంచి పంపించి వేశారు. తిరిగి ఆయా ఆక్రమణలు పునరావృతం కాకుండా చూడాలని ఈస్ట్ ట్రాఫిక్ సీఐ ఏ.అశోక్ కుమార్ ట్రాఫిక్ సిబ్బందికి తగు సూచనలు జారీ చేసారు.



రోడ్డుపై ఆక్రమణలు తొలగిస్తున్న ఈస్ట్ ట్రాఫిక్ సీఐ అశోక్‌కుమార్, సిబ్బంది

పేకాట స్థావరాల పై పోలీసుల దాడులు

● 27 మంది అరెస్టు ● రూ.లక్షా 71 వేలు స్వాధీనం

గుంటూరు, మే 10 (ఆంధ్రజ్యోతి) : నగరంలోని రెండు పేకాట స్థావరాలపై పోలీసులు శనివారం ఆకస్మిక దాడులు నిర్వహించారు. పట్టాభిపురం పోలీస్‌స్టేషన్ పరిధిలోని బృందావన్ గార్డెన్స్‌లో గల హోటల్లో పేకాడుతున్నారనే సమాచారం మేరకు పట్టాభిపురం సిఐ గంగా వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది హోటల్‌పై దాడి చేశారు. హోటల్లో పేకాడుతున్న పది మందిని అరెస్ట్ చేసి వారి వద్ద నుంచి 90 వేల నగదు స్వాధీనం చేసుకున్నారు. అదేవిధంగా అరండల్ పేట పోలీస్‌స్టేషన్ పరిధిలోని అరండల్‌పేట 9వ లైన్‌లో ఓ ఇంట్లో పేకాడుతున్నారనే సమాచారంపై ఎస్సై ఆరోగ్య రాజు ఆధ్వర్యంలో సిబ్బంది ఆ ఇంటి పై దాడి చేశారు. అక్కడ పేకాడుతున్న 17 మందిని అదుపులోకి తీసుకొని వారి వద్ద నుంచి రూ.81 వేలు స్వాధీనం చేసుకున్నారు.

ఈ సందర్భంగా ఆయా సీఐలు మాట్లాడుతూ తమ స్టేషన్ల పరిధిలో ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడినా, అసాంఘిక కార్యక్రమాలు నిర్వహించిన కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ముఖ్యంగా పేకాట, వ్యభిచారం, క్రికెట్ బెట్టింగ్స్, గంజాయి వంటి కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఆయా చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు సంబంధించిన సమాచారం ఉంటే తమకు తెలియజేయాలని వారు కోరారు.



సీఎంఆర్ఎఫ్ చెక్కులు పొందినవారితో ఎమ్మెల్యే నసీర్

సీఎంఆర్ఎఫ్ పేదలకు ఆపన్నహస్తం

● తూర్పు ఎమ్మెల్యే నసీర్

● 12 మందికి రూ.29 లక్షల చెక్కులు అందజేత

గుంటూరు, మే 10(ఆంధ్రజ్యోతి): సీఎం సహాయనిధి పేదపాలిట ఆపన్నహస్తమని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే మొహమ్మద్ నసీర్ అన్నారు. గుంటూరు తూర్పు కార్యాలయంలో శనివారం ఆయన 12 మంది బాధితులకు రూ.29 లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అత్యవసర పరిస్థితుల్లో ప్రైవేటు వైద్యశాలలో చికిత్స తీసుకుని ఆర్థికంగా చితికిపోయిన వారికి సీఎం రిలీఫ్ ఫండ్ ఒక వరమని చెప్పారు. పేద ప్రజలెవరూ వైద్యానికి ఇబ్బందులు పడకూడదనే గొప్ప మనసుతో సీఎం చంద్రబాబు నాయుడు సీఎం రిలీఫ్ ఫండ్ అందిస్తున్నారని తెలిపారు. బాధిత కుటుంబీకులు మాట్లాడుతూ తాము అనారోగ్యం కారణంగా ప్రైవేటు వైద్యశాలల్లో చికిత్స తీసుకుని తీవ్రంగా నష్టపోయామని, సీఎం రిలీఫ్ ఫండ్ వచ్చేలా చేసి తమను ఆదుకున్న ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కార్పొరేటర్ యల్లావుల అశోక్, మహంకాళి నరసింహారావు, జాగర్లమూడి శ్రీనివాస్, కోటా పిచ్చిరెడ్డి, వంగర ఏడుకొండలు, మహమ్మద్ హఫీజ్, శీను నాయక్, పిడతల బాబురావు, అబ్దుల్ సలీం పాల్గొన్నారు.

జాబ్ మేళా యువతకు సువర్ణావకాశం

ఈనెల 14న తూర్పు నియోజకవర్గంలో నిర్వహించే జాబ్ మేళా నిరుద్యోగులకు సువర్ణావకాశమని ఎమ్మెల్యే నసీర్ అన్నారు. గుంటూరు తూర్పు కార్యాలయంలో ఆయన స్థానిక నేతలతో కలిసి జాబ్ మేళా పోస్టర్‌ను ఆవిష్కరించారు.


మురళీ నాయక్ పోరాటం స్ఫూర్తిదాయకం

జవాన్ మురళీ నాయక్ పోరాటాన్ని యావత్ భారతావని మరిచిపోదని ఎమ్మెల్యే నసీర్ అన్నారు. గుంటూరులోని తన కార్యాలయంలో శనివారం మురళీ నాయక్ చిత్రపటానికి ఆయన పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 'నీ వీర మరణంతో ధరిత్రి కన్నీటిలో తడుస్తోందని, నీ సాహసం, నీలాంటి వీరుడి త్యాగం దేశానికి గర్వకారణం' అని ఆయన కొనియాడారు. ఉగ్రవాద పెనుభూతాన్ని, దాయాది పాకిస్థాన్ చర్యలను ఆయన దుయ్యబట్టారు.

అధికారాన్ని అడ్డంపెట్టుకుని భూములు కబ్జాచేసిన వైసీపీ నేతలు

● ఏపీ ఇండస్ట్రియల్ కార్పొరేషన్ చైర్మన్ దేగల ప్రభాకర్

గుంటూరు, మే 10 (ఆంధ్రజ్యోతి) : గత ప్రభుత్వ హయాంలో అధికారాన్ని అడ్డం పెట్టుకొని వైసీపీ నాయకులు తమ భూములు కబ్జా చేశారని ఏపీ ఇండస్ట్రియల్ కార్పొరేషన్ చైర్మన్ దేగల ప్రభాకర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళగిరి లోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో శనివారం నిర్వహించిన ప్రజా వినతుల కార్యక్రమంలో వైసీపీ అక్రమాలపైనే ఎక్కువ ఫిర్యాదులు వచ్చాయని ఆయన చెప్పారు. కార్యక్రమంలో బాధితుల నుంచి వినతులు స్వీకరించిన ఆయన వారికి తగిన న్యాయం చేసేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా చైర్మన్ దేగల ప్రభాకర్ మాట్లాడుతూ గత వైసీపీ పాలనలో జరిగిన భూ ఆక్రమణలు, దౌర్జన్యాలకు సంబంధించిన వినతులే ఎక్కువగా వస్తున్నాయని తెలిపారు. వైసీపీ నాయకులు తమ భూములను అన్యాయంగా ఆక్రమించుకున్నారని పేదలు, మహిళలు పెద్ద సంఖ్యలో వచ్చి వినతులు ఇచ్చారని వెల్లడించారు. తమ భూములను 22ఏ కిందకు చేర్చి అసైన్డ్ భూములు అంటున్నారని, తమకు న్యాయం చేయాలని బాధితులు కోరారు. గత ప్రభుత్వంలో వైసీపీ నాయకులకు అరాచకాలు, భూ దోపిడి మీద ఉన్న శ్రద్ధ ప్రజల సమస్యల మీద లేదని చైర్మన్ దేగల ప్రభాకర్ విమర్శించారు. వైసీపీ నేతలు గత ఐదేళ్లుగా ఎలా ప్రజలను హింసించారో ఈ వినతులను చూస్తుంటేనే అర్థమవుతుందన్నారు. బాధితుల నుంచి వచ్చిన వినతులన్నిటిని సంబంధిత అధికారులకు పంపించి పరిష్కారం చూపుతామని అర్జీదారులకు చైర్మన్ దేగల ప్రభాకర్ హామీ ఇచ్చారు.



వినతులు స్వీకరిస్తున్న దేగల ప్రభాకర్

ఉగ్రభూతాన్ని అంతం చేయడమే భారత్ లక్ష్యం

● ఏపీ టెక్నాలజీ సర్వీసెస్ చైర్మన్ మన్నవ



మన్నవ మోహనకృష్ణ

గుంటూరు, మే 10 (ఆంధ్రజ్యోతి): దేశంలో ఉగ్రవాదాన్ని పూర్తిస్థాయిలో అంతమొందించేందుకు కృషి చేస్తున్న ప్రధాని నరేంద్ర మోదీ సంకల్పానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని ఏపీ టెక్నాలజీ సర్వీసెస్ చైర్మన్ మన్నవ మోహనకృష్ణ పిలుపునిచ్చారు. ఆ మేరకు శనివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. దేశ సరిహద్దుల్లో కాల్పుల విమరణకు ఇరు దేశాలు అంగీకారం తెలపడం శుభసూచకమని, కానీ పాకిస్థాన్ ముష్కరులు రెచ్చగొట్టే చర్యలకు పాల్పడుతున్న వేళ అందరూ అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. పాకిస్థాన్ అభ్యర్థన మేరకే కాల్పుల విరమణ జరిగిందని, ప్రపంచాన్ని పట్టి పీడిస్తున్న ఉగ్రభూతాన్ని అంతం చేయడమే భారత్ అసలు లక్ష్యమని ఆయన అన్నారు. దేశం కోసం పోరాడుతున్న జవానులకు మనోధైర్యాన్ని కలుగచేసేందుకు అందరం సమష్టి కృషి చేద్దామన్నారు. మతం అడిగి హతమారుస్తున్న ఉగ్రవాదులను అంతమొందించాల్సిన అవసరం ఈ సమాజానికి ఎంతైనా ఉందన్నారు. భారత్, పాకిస్తాన్ మధ్య యుద్ధ మేఘాలు కమ్మిన వేళ పోరాటం చేస్తున్న సైనికులకు ప్రజలంతా మద్దతుగా నిలవాలన్నారు. ఆపరేషన్ సిందూర్‌లో భాగంగా భారత సైనికులకు ఆయన తన సంఘీభావాన్ని ప్రకటించారు. మురళీనాయక్ త్యాగాన్ని దేశం మరవదన్నారు.

ముగిసిన రాష్ట్రస్థాయి చెస్ పోటీలు

గుంటూరు(తూర్పు), మే 10(ఆంధ్రజ్యోతి): పెదకాకాని ఎస్ కల్యాణ మండపంలో గత రెండు రోజులుగా జరుగుతున్న అండర్-7 బాల, బాలికల రాష్ట్ర స్థాయి చదరంగపు పోటీలు శనివారంతో ముగిశాయి. ముగింపు కార్యక్రమంలో పలువురు ప్రముఖులు కోనేరు అశోక్, దామచర్ల శ్రీనివాస్, జీ మురళీకృష్ణ, కొల్లా సాంబశివరావు, షేక్ ఖాసిం, టోర్నమెంట్ చీఫ్ ఆర్బిటర్ ఎమ్ రాజీవ్, టోర్నమెంట్ డైరెక్టర్ చక్రవర్తి తదితరులు పాల్గొని విజేతలకు పతకాలు, సర్టిఫికెట్స్ అందజేశారు. విజేతలు వచ్చే నెలలో ఒరిస్సాలో జరిగే జాతీయ పోటీలలో పాల్గొంటారని నిర్వాహకులు తెలిపారు. బాలుర విభాగంలో యెషిల్, సౌర్య ఆర్యన్, బాలికల విభాగంలో సుదీక్ష, శాన్వి విజేతలుగా ఉన్నట్టు చెప్పారు.



పోటీలలో పాల్గొన్న క్రీడాకారులతో దామచర్ల శ్రీనివాస్, కోనేరు అశోక్ తదితరులు



కార్గిల్‌యుద్ధం సమయంలో ఉన్నతాధికారులతో బావూజీపాలెంకు చెందిన సైనికులు

ఆ ఊరే ఒక సైన్యం!

ఆ ఊరే ఒక సైన్యం. దేశ సంరక్షణకు ఆ గ్రామస్తులు వెనుకాడరు. తరతరాల నుంచి ఇంటికి ఇద్దరు నుంచి ఐదుగురు సైన్యంలో సేవలిందిస్తున్నారు. దేశ సంరక్షణలో వారు అసువులు బాస్తున్నా.. భారతావనికి తల్లిదండ్రులు తమ బిడ్డలను దత్తత ఇస్తూనే ఉన్నారు. ఇంతటి సేవలందిస్తున్న ఆ గ్రామాన్ని ఆర్మీ గుర్తించి..దత్తత తీసుకుంది. పహల్గాం దాడిని ముక్త కంఠంతో ఖండిస్తూ..ఉగ్ర పీచమణచే సత్తా భారత్‌కు ఉందని బావూజీపాలెం మాజీ సైనికులు ధీమా వ్యక్తం చేస్తున్నారు. దేశ సంరక్షణకు ఇంకా ఎంతమంది సైనికులనైనా అందిస్తామని చెబుతున్నారు.

- భారతావనికి..సైనికులను దత్తత ఇస్తున్న బావూజీపాలెం
- తరాల నుంచి సైన్యంలో విధులు
- ఇంటికి ఇద్దరి నుంచి ఐదుగురి వరకు సేవలు
- గ్రామానికి ప్రత్యేక గుర్తింపు.
- దత్తత తీసుకున్న ఆర్మీ
- పహల్గాం దాడి హేయం.. ఉగ్ర పీచమణచాలి
- ఆ సత్తా భారత్‌కు ఉంది: మాజీ సైనికులు

రేపల్లె, మే10 (ఆంధ్రజ్యోతి): కశ్మీర్‌లోని పహల్గాంలో 26 మంది పర్యాటకులను పొట్టనబెట్టుకున్న పాకిస్తాన్ ఉగ్ర వాదులను మట్టుపెట్టేందుకు వీరోచితంగా పోరాడుతున్న భారత సైన్యంలో బాపట్ల జిల్లా నిజాంపట్నం మండలం, బావూజీపాలేనికి చెందిన సైనికులు అధిక సంఖ్యలో ఉన్నారనడంలో ఎలాంటి సందేహం లేదు. 550 కుటుంబాలున్న ఈ గ్రామ జనాభా 2,400 మంది. గ్రామానికి చెందిన 200 మంది సైనికులు దేశ సరిహద్దుల్లో భారతవని రక్షణ కోసం పహారా కాస్తున్నారు. దేశ రక్షణ కోసం పోరాడుతూ అనేక మంది ప్రాణాలు కోల్పోయినప్పటికీ.. తమ పిల్లలను సైన్యంలోకి పంపేందుకు తల్లిదండ్రులు ఏమాత్రం ఆలోచించడం లేదు. గతంలో ఆర్మీ తమ దత్తత గ్రామంగా బావూజీపాలేన్ని ప్రకటించింది. జమ్ముకశ్మీర్‌లో తమ గ్రామానికి చెందిన సైనికులు ఎక్కువ మంది ఉన్నారని గ్రామస్తులు గర్వంగా చెప్పుకుంటున్నారు. పహల్గాం ఘటన హేయమైన చర్య అని, ఉగ్రవాదులను అంతమొందించడంలో భారత్ వెనుకాడబోదంటూ ధైర్యం ప్రదర్శిస్తున్నారు. దాడికి పాల్పడిన ఉగ్రవాదులను భారత్ అణచివేస్తుందన్న.. పూర్తి విశ్వాసాన్ని మాజీ సైనికులు చూపుతున్నారు.

గ్రామాన్ని దత్తత తీసుకున్న ఆర్మీ

బావూజీపాలెంలో అత్యధికంగా సైనికులు ఉన్నారని గుర్తించి.. ఆర్మీ మద్రాస్ స్పాన్సర్ ఉన్నతాధికారులు 1980లో గ్రామాన్ని దత్తత తీసుకున్నారు. ఇక్కడ మంచి నీటి పథకం నిర్మించారు. అప్పట్లోనే విద్యుత్ వసతి కల్పించడంతో పాటు.. జవాన్ల కోసం ప్రత్యేక బ్యాంకును ఏర్పాటు చేశారు. బావూజీపాలేనికి మిలటరీ ఉన్నతాదికారుల్లో ప్రత్యేక గుర్తింపు ఉంది. ఇక్కడి నుంచి ఎవరైనా ఆర్మీలో చేరేందుకు వెళితే.. వెంటనే వారికి అనుమతులు మంజూరు చేస్తారు.

దేశ సంరక్షణలో సైన్యం పటిష్టం



దేశ రక్షణలో భారత సైన్యం పటిష్ఠంగా ఉందని, ఎంతటి విపత్కర పరిస్థితుల్లోనైనా.. ముందుండి పోరాడేశక్తి ఆర్మీకే ఉంటుందంటున్నారు మాజీ సైనికుడు షేక్ దాదాబేర్. 1971లో పాకిస్తాన్, ఇండియా యుద్ధంలో బావూజీపాలెం నుంచి 20 మంది సైనికులు పైనే పాల్గొన్నారని ఆయన చెప్పుకొచ్చారు. ప్రస్తుతం వారిలో పదిమంది వరకు గ్రామంలో ఉన్నారని చెప్పారు. సహచరులు షేక్ సుభాని, ఎండీ అబ్దుల్లా, ఎండీ గౌస్, అబ్దుల్ రషీద్, ఎండీ మస్తాన్ వలీలు పాకిస్తాన్ యుద్ధంలో పాల్గొన్నారని వివరించారు. మొదటి నుంచి పాకిస్తాన్ కవ్వింపు చర్యలకు పాల్పడుతూ ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తుందని మండిపడ్డారు. ఉగ్రవాదులను మట్టి కరిపించేందుకు భారత్ వెనుకాడబోదన్నారు.

ఇండియా,పాకిస్తాన్ యుద్ధంలో పాల్గొన్న మాజీ సైనికుడు షేక్‌దాదాబేర్



సైనిక ఉన్నతాధికారులతో బావూజీపాలెంకు చెందిన సైనికుల గ్రూప్ ఫొటో

ఐదు తరాల నుంచి మిలటరీలోనే విధులు



ఐదు తరాల నుంచి తమ కుటుంబం దేశరక్షణలో ఉందని బావూజీపాలేనికి చెందిన మహ్మద్ ఇబ్రహీం తెలిపారు. 1971లో ఇండియా - పాకిస్తాన్ యుద్ధంలోనూ పాల్గొన్నట్లు చెప్పారు. దేశ ప్రజలపై.. అమానుషంగా పాక్ ఉగ్రవాదులు దాడి చేయడం హేయమైన చర్య అని ఖండించారు. వారిని అంతమొందించేందుకు భారత్ వెనుకాడబోదని స్పష్టం చేశారు. అప్పట్లో ఇంత టెక్నాలజీ లేదని, యుద్ధం వస్తే ఎంత దూరమైన మంచుకొండల్లోనైన నడుచుకుంటూ వెళ్లాల్సి వచ్చేదని గుర్తుచేసుకున్నారు. బోర్డర్ సమీపంలోనే ఆయుధాలు దాచుకుని, యుద్ధం చేయాల్సి వచ్చేదని చెప్పారు. భారతదేశం ఎంతో అభివృద్ధి చెందిందని, దేశం వైపు చూసే పరిస్థితి ప్రస్తుతం ఏ దేశానికి లేదని ధీమా వ్యక్తం చేశారు. తనకు ఇద్దరు కుమారులు మహ్మద్ నజీర్ అహ్మద్, మహ్మద్ గాలం కార్గిల్ యుద్ధంలో పాల్గొన్నట్లు చెప్పారు.

ఇండియా - పాకిస్తాన్ యుద్ధంలో పాల్గొన్న మహ్మద్ ఇబ్రహీం

నాలుగు తరాల నుంచి..



తమ కుటుంబం నాలుగు తరాల నుంచి దేశరక్షణ కోసం పనిచేస్తోందని గ్రామానికి చెందిన మాజీ సైనికుడు షేక్ మస్తాన్‌వలీ తెలిపారు. 1965లో ఉద్యోగ బాధ్యతలు చేపట్టి.. 1987లో ఉద్యోగ విరమణ చేశానని చెప్పారు. జమ్ముకాశ్మీర్, మిజోరాం, అబీఘర్, శ్రీగంగా నగర్‌లో పంజాబ్‌లో విధులు నిర్వహించినట్లు తెలిపారు. తమ తాత మహ్మద్ అనీఫ్ జవానుగా యుద్ధంలో మృతి చెందారని గుర్తుచేశారు. తన తండ్రి అహ్మద్ ఇబ్రహీం మిలటరీలో 30 ఏళ్ల పాటు సేవలు అందించారని తెలిపారు. తనకు ముగ్గురుకుమారులని.. అందరూ ఆర్మీలోనే పనిచేస్తున్నారని, ఇద్దరు అమ్మాయిలనూ ఆర్మీలో పనిచేసేవారికి ఇచ్చి వివాహం చేశానని గర్వంగా చెప్పారు. దేశరక్షణ కోసం తమ గ్రామం పాటుపడుతుందని, ఇంటికి నలుగురు చొప్పున సైన్యంలో చేరి విధులు నిర్వహించడంతో.. దేశవ్యాప్తంగా గ్రామానికి ప్రత్యేక గుర్తింపు ఉందన్నారు.

మాజీ సైనికుడు కార్గిల్ యుద్ధంలో పాల్గొన్న షేక్ మస్తాన్‌వలీ

డిజిటల్ జనసేవా కేంద్రంగా ఇండియా పోస్టు

● కేరళ పర్యటనలో కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని

గుంటూరు, మే 10(ఆంధ్రజ్యోతి): ఇండియా పోస్టును డిజిటల్ జనసేవా కేంద్రంగా మరుస్తున్నామని, ఇండియా పోస్టు జాతీయ లాజిస్టిక్ భాగస్వామిగా మారుతుందని కమ్యూనికేషన్స్ శాఖ కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. కేరళలోని తిరువనంతపురం జిల్లాలో శనివారం ఆయన పర్యటించారు. పర్యటనలో భాగంగా ప్రముఖ వైష్ణవ ప్రాచీన పుణ్యక్షేత్రమైన తిరువనంతపురంలోని అనంతపద్మనాభ స్వామిని, శివగిరి మఠాన్ని ఆయన దర్శించుకున్నారు. అనంతరం వరకలలో నూతన కార్యాలయాన్ని అటింగల్ పార్లమెంటు సభ్యుడు అడోర్ ప్రకాశ్‌తో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వంద శాతం అక్షరాస్యత కలిగిన కేరళకు రావడం తనకెంతో సంతోషం కలిగించిందన్నారు. తపాలా శాఖను సమగ్ర అభివృద్ధికి వేదికగా, ముఖ్య పౌర సేవలు, డిజిటల్, ఆర్థిక సాధికారతకు కేంద్రంగా చేస్తున్నామని చెప్పారు. ప్రపంచ వ్యాప్తంగా తపాలా వ్యవస్థ తగ్గుముఖం పడుతున్నా ఈ డిజిటల్ యుగంలో భారత్‌పోస్టు ఒక కొత్త మార్గాన్ని ఎంచుకుందని తెలిపారు. ప్రపంచంలోనే అతిపెద్ద నెట్‌వర్క్ ఉన్న భారత తపాలా శాఖ ఇప్పటిదాకా 1.6 లక్షలకు పైగా పోస్టాఫీసులను కలిగి ఉందన్నారు. ప్రధానమంత్రి మోదీ దూరదృష్టితో డిజిటల్ జనసేవా కేంద్రంగా మార్పు జరిగిందన్నారు. 420కిపైగా పోస్టాఫీసుల్లో పాస్‌పోర్టు సేవలను అందిస్తున్నామని, ఆధార్, మొబైల్ బ్యాంకింగ్ క్యూఆర్ కోడ్ లావాదేవీలతో ప్రతి పౌరుడిని డిజిటల్ ఇండియాలో భాగస్వాములను చేస్తున్నామన్నారు. పర్యటనలో భాగంగా ప్రముఖ సామాజిక, ఆధ్యాత్మికవేత్త నారాయణగురుకు చెందిన శివగిరి మఠాన్ని ఆయన సందర్శించారు.



పోస్టాఫీస్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్

తేజం పలచబడుతోంది

కొనుగోళ్లకు ఆయిల్ కంపెనీలు వెనకడుగు

గుంటూరు మిర్చియార్డు నుంచి 60 శాతం విక్రయం ఈ రకానిదే

శాస్త్రవేత్తలు తక్షణం దృష్టి పెట్టకపోతే ఎగుమతులు పడిపోయే అవకాశం

గుంటూరు, మే 10 (ఆంధ్రజ్యోతి): మిర్చి రకాల్లో రారాజుగా పరిగణించే తేజ వెరైటీ ఈ సంవత్సరం క్లిష్ట పరిస్థితులను ఎదుర్కొన్నది. చీడపీడలు సోకుతుండటంతో గతంలో మందంగా ఉండే కాయ ఇప్పుడు చాలా పలచగా కాపు కాస్తున్నది. దీంతో మిరపకాయ నుంచి రావాల్సినంత మోతాదులో ఆయిల్ తీయలేకపోతున్నారు. ఈ ఏడాది తేజ వెరైటీ మిర్చి ధర పెరగకపోవడానికి దారి తీసిన కారణాల్లో ఇది ప్రధానమైనదని మార్కెటింగ్ వర్గాలు ఒక అంచనాకు వచ్చాయి. ఈ విషయాన్ని ఉద్యానశాఖ, ఆచార్య ఎన్జీ రంగా యూనివర్సిటీ శాస్త్రవేత్తల దృష్టికి తీసుకెళ్లాలని భావిస్తున్నాయి. కనీసం వచ్చే సీజన్‌కు అయినా మేలిమిరకం విత్తనాలు రైతులకు అందేలా చూడాలని కోరనున్నాయి. గుంటూరు, పల్నాడు, కర్నూలు తదితర జిల్లాల్లో తేజ వెరైటీ మిర్చిని అధిక విస్తీర్ణంలో రైతులు సాగు చేస్తుంటారు. చాలా ఘాటుగా ఉండటంతో విదేశాల్లో ప్రజలు ఎక్కువగా మక్కువ చూపుతుంటారు. అలానే మందుల తయారీలో వినియోగించే ఆయిల్స్‌ను తేజ వెరైటీ మిర్చిని ప్రాసెసింగ్ చేసి తీస్తారు. దేశ వ్యాప్తంగా ఉన్న నాలుగు కంపెనీలు తేజ వెరైటీ నుంచి తీసిన ఆయిల్‌ని విదేశాలకు ఎగుమతి చేస్తుంటాయి. దీంతో ఈ రకం కోసం ఆయా కంపెనీలు ఇక్కడి ఎక్స్‌పోర్టర్లకు ఆర్డర్లు పెడుతుంటాయి. యార్డు నుంచి ఏటా కోటికి పైగా మిర్చి టిక్కీలు వివిధ దేశాలు/రాష్ట్రాలకు ఎగుమతి చేస్తుండగా దాదాపుగా 60 శాతం తేజ రకం ఆక్రమిస్తుంది. కాగా ఈ ఏడాది సీజన్ ప్రారంభం నుంచి తేజ వెరైటీ మిర్చి ధర పెరగకుండా స్థిరంగా కొనసాగింది. నాణ్యతని బట్టి క్వింటాల్‌కు రూ.8 వేల నుంచి రూ.14 వేల వరకు ధర లభించింది. గతంలో ఇదే రకం క్వింటాల్ ధర రూ.22 వేలకు చేరుకొన్న రోజులున్నాయి. అమ్మకాలపరంగా ఎలాంటి తగ్గుదల నమోదు కాలేదు. రేటు తగ్గడంతో మార్కెట్ ఫీజు వసూళ్లు తగ్గాయి. ఇందుకు కారణాలపై ఆరా తీయగా తేజ మిరపకాయ బాగా పలచగా తయారు కావడం వల్ల ఆయిల్ కంపెనీలు ధర పెంచలేదని ఎక్స్‌పోర్టర్లు యార్డు అధికారులకు చెప్పారు.



డ్రైవింగ్ ట్రాక్‌లో ఏర్పాటు చేసిన సెన్సార్లు

నేర్చుకుని వస్తేనే.. లైసెన్స్!

డ్రైవింగ్ పరీక్షలకు వెళుతున్నారా.. జాగ్రత్తగా ఉండండి.. పూర్తి మెళకువలు నేర్చుకున్న తర్వాతే పరీక్షలకు హాజరుకండి. ఏజెంట్ల పైరవీలు, సిఫారసులతో డ్రైవింగ్ లైసెన్సులు దొరకవు. ఎట్టిపరిస్థితిల్లోనూ వాహనాన్ని నడపాల్సిందే. అందుకే పూర్తిగా శిక్షణ పొందిన తర్వాతే డ్రైవింగ్‌కు రండి. లేదంటే మీరు జీవితకాలం డ్రైవింగ్ లైసెన్స్‌కు దూరమవుతారు.

- అందుబాటులోకి ఆటోమేటిక్ డ్రైవింగ్ టెస్టింగ్ ట్రాక్
- సీసీ కెమెరాలు, సెన్సార్ల పర్యవేక్షణ
- చిన్నపాటి పొరపాట్లకూ తిరస్కరణ
- గుంటూరులో మొదలైన నూతన విధానం

గుంటూరు(తూర్పు), మే 10(ఆంధ్రజ్యోతి): డ్రైవింగ్ లైసెన్స్‌ల ప్రక్రియను కేంద్ర ప్రభుత్వం మరింత క్లిష్టతరం చేసింది. గతంలో రవాణ వాహన తనిఖీ అధికారుల ఆధ్వర్యంలో జరిగే ఈ ప్రక్రియను పూర్తిగా మార్చేసింది. ఆటోమేటిక్ డ్రైవింగ్ టెస్టింగ్ ట్రాక్స్ అందుబాటులోకి తీసుకువచ్చి, ట్రాక్‌ల్లో సీసీ కెమెరాలు, సెన్సార్లను ఏర్పాటు చేయనుంది. ఈ ప్రక్రియను నెట్ సొల్యూషన్స్ అనే సంస్థకు, డ్రైవింగ్ టెస్ట్ స్లాట్ బుక్ చేసేందుకు సారథి పోర్టల్‌ను అప్పజెప్పింది. దాదాపు రూ.కోటి నిధులు ఇందుకు ఖర్చుచేసింది. ఈ విధానం ద్వారా డ్రైవింగ్ టెస్ట్‌లో విజయవంతం అయితేనే లైసెన్స్ జారీ చేస్తున్నారు. రాష్ట్రంలో ఉన్న 9 నగరాల్లో అమలు చేస్తున్న విధానాన్ని, 20 రోజుల క్రితం గుంటూరులో అందుబాటులోకి తీసుకువచ్చారు.

కష్టతరంగా మారిన ప్రక్రియ

నూతన విధానంలో గుంటూరులో రవాణ శాఖ కార్యాలయంలో 600 మీటర్ల డ్రైవింగ్ ట్రాక్‌లో మొత్తం 12 సెన్సార్లు ఏర్పాటు చేశారు. ద్విచక్ర వాహనదారులు కాళ్లు కింద పెట్టినా, సరైన సమయంలో సిగ్నల్స్ ఆన్ చేయకపోయినా, ట్రాక్ పక్కనున్న గోడ లేదంటే సెన్సార్లకు తగిలినా, ఇతర చిన్న పొరపాట్లు చేసినా డ్రైవింగ్ టెస్టులో తక్కువ మార్కులు నమోదవుతున్నాయి. లైట్ మోటార్ వాహనాలకు స్టీరింగ్ ముందు కెమెరా కూడా ఏర్పాటు చేస్తున్నారు. తల ఎలా తిప్పుతున్నారో కూడా అందులో నమోదు అవుతున్నాయి. మొత్తం 12 సెన్సార్లలో ఎక్కువ పొరపాట్లు జరిగితే ఆ డ్రైవింగ్ టెస్ట్ ఫెయిల్‌గా, తక్కువ పొరపాట్లు నమోదైతే డ్రైవింగ్ లెసెన్స్ సక్సెస్ అని నమోదవుతుంది.

ఎక్కువమంది ఫెయిల్

దాదాపు 20 రోజులు క్రితం ప్రారంభమైన ఈ విధానంలో గుంటూరులో మొత్తం 1,100 మంది డ్రైవింగ్ టెస్ట్‌లకు హాజరైతే.. 300 మంది మాత్రమే లైసెన్స్ పొందారు. ఫెయిలైన వారికి రెండు నుంచి మూడుసార్లు అవకాశాన్ని కల్పిస్తున్నారు. అక్కడ కూడా ఫెయిల్ అయితే మరోసారి ఎల్ఎల్ఆర్ దరఖాస్తు చేసుకోవాల్సిందే. గత నాలుగు రోజుల నుంచి పదిమంది లోపే డ్రైవింగ్ పరీక్షలకు హాజరవుతున్నారు. అది కూడా విదేశాలకు, ఇతర అత్యవసరాలు, లేదంటే లైసెన్సును పొడిగించుకునే వారు మాత్రమే.

ముందస్తు అవగాహన తప్పనిసరి..

డ్రైవింగ్ టెస్ట్‌కు ముందు ఒక రోజు లేదా కనీసం గంట ముందైనా.. అవగాహన కల్పించాలి. ఎంపిక చేసిన నగరాల్లో డ్రైవింగ్ టెస్ట్‌కి ముందు 15 నిమిషాల వీడియోను వాహనదారులకు చూపించిన తర్వాతే ట్రాక్ పైకి పంపుతున్నారు. గుంటూరులో మాత్రం ఈ విధానం అందుబాటులో లేకపోవడంతో వాహనదారులు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారు. నూతన డ్రైవింగ్ టెస్ట్ విధానాన్ని త్వరలోనే జిల్లా కేంద్రాలైన నరసరావుపేట, బాపట్లలో కూడా అందుబాటులోకి వస్తుందని అధికారులు చెబుతున్నారు.


అవగాహన కల్పిస్తాం




పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులకు ఒకరోజు ముందే ఈ విధానంపై పూర్తిగా అవగాహన కల్పించాలని ప్రభుత్వాన్ని కోరాం. అనుమతి రాగానే అమలు చేస్తాం. అంతేగాక సెన్సార్లలో నమోదు అవుతున్న చిన్నపాటి తప్పులను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తాం. ప్రస్తుతం జరుగుతున్న విధానం అధికారుల పర్యవేక్షణలో ఉంది. కాబట్టి భయం వీడి పరీక్షలకు హాజరవ్వండి. - కె.సీతారామిరెడ్డి, జిల్లా రవాణా ఉప కమిషనర్, గుంటూరు



పీఎం కిసాన్ యోజన పేరుతో వాట్సప్‌లకు వస్తున్న మెసేజ్ ఇలా...



మన స్టేటస్ తెలుసుకునేందుకు దానిపై క్లిక్ చేస్తే హానికరమైన మెసేజ్ అని వస్తున్న హెచ్చరిక



హెచ్చరిక కూడా పట్టించుకోకుండా క్లిక్ చేస్తే ఇన్‌స్టాల్ అని రావటం, ప్రమాదకరమైన యాప్ ఇన్‌స్టాల్ కాగానే మన ఫోన్ హ్యాక్ కావటం



పవన్ కల్యాణ్ ప్రభుత్వం కొత్త రుణ పథకం పేరుతో సాంఘిక మాధ్యమాల్లో ప్రత్యక్షమైన ప్రకటన

ఇదో.. కొత్త పేతకం!

● ప్రభుత్వ పథకాల పేరుతో వాట్సాప్ మెస్సేజ్‌లు ● నొక్కితే వ్యక్తిగత సమాచారం, నగదు నొక్కేస్తున్నారు.. ● పీఎం కిసాన్ లబ్ధిదారులే టార్గెట్.. ● డిప్యూటీ సీఎం పేరుతో.. రుణ పథకమంటూ నోటిఫికేషన్లు..

తెనాలి, మే 10, (ఆంధ్రజ్యోతి): పీఎం కిసాన్ యోజన పేరుతో మనకు మెసేజ్ వస్తుంది. దీంతో డబ్బులు ఏమైనా..మన బ్యాంకు ఖాతాలో పడ్డాయని.. స్టేటస్ చూసుకుందామన్న ఆత్రుతతో నొక్కితే అంతే సంగతులు. ఫోన్ హ్యాక్ అవడం, హ్యాకర్ల చేతుల్లోకి మన పూర్తి సమాచారం వెళ్లిపోవడం.. క్షణాల్లో మన ఖాతాలో ఉన్న డబ్బు మాయమైపోవడం జరుగుతుంది. ఇదీ ప్రస్తుతం వాట్సాప్ యూజర్లను వణికిస్తున్న ఆన్‌లైన్ ఘరానా మోసం.

వాట్సాప్ ద్వారా వల..

వాట్సప్ గ్రూప్‌లే లక్ష్యంగా హ్యాకర్లు వల విసురుతున్నారు. మనకు తెలియకుండా బ్యాంకు ఖాతాలోని డబ్బు.. ఫోన్‌లోని సమాచారం మొత్తాన్ని దోచేస్తున్నారు. ఇదికాక ప్రముఖుల ఫొటోలు, ప్రభుత్వ అధికారిక ముద్రలు ఉపయోగించి రుణాల పేరుతో చేస్తున్న మోసాలకూ హద్దు లేకుండా పోతోంది. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన రుణ పథకమంటూ తాజాగా కొత్త ప్రకటనలు సామాజిక మాధ్యమాల్లో పుట్టుకొచ్చాయి. డిజిటల్ అరెస్ట్ పేరుతో జరుగుతున్న మోసాలపై కేంద్ర ప్రభుత్వం అవగాహన కల్గించినా.. తాజాగా తెనాలికి చెందిన విశ్రాంత ఉద్యోగి రూ. 50 లక్షలు పోగొట్టుకున్న విషయం తెలిసిందే. ప్రభుత్వ సైట్‌ల నుంచి వస్తున్నట్లు ప్రత్యక్షమయ్యే.. మెసేజ్‌లతో ఎంతమంది దగా పడుతున్నారనేది లెక్కకు అందని ప్రశ్నే.

పీఎం కిసాన్ పేరుతో..నయా మోసం

ప్రధాన మంత్రి కిసాన్ సమ్మాన్ నిధి పథకం కింద ఫిబ్రవరిలో 19వ విడత నగదును కేంద్రం రైతుల ఖాతాల్లో జమ చేసింది. 20 విడత జూన్‌లో లేదా జులైలో వేసే అవకాశం ఉంది. దీనికి సంబంధించి స్పష్టమైన తేదీని ప్రభుత్వం ప్రకటించలేదు. కనీసం రైతులకు రిజిస్ట్రేషన్, ఈకేవైసీ చేయాలనే ప్రకటనా చేయలేదు. కానీ, ఈ నెలలో దీనికి సంబంధించిన ఏపీకే మెసేజ్ ఒకటి వాట్సాప్ గ్రూప్‌లలో ప్రత్యక్షం అవుతోంది. కానీ, ఆత్రుతతో ఓపెన్ చేస్తే మోసపోతారు. పీఎం కిసాన్ మొత్తాన్ని రైతుల ఖాతాల్లోకి వేసే ముందు ప్రభుత్వం ఒక మెసేజ్, రైతుల వివరాలతో ఒక ఫైల్ వస్తుంది. అయితే వీటిని ఓపెన్ చేస్తే హానికరం అనే హెచ్చరికలు ఏవీ రావు. ఫైల్ బాగానే ఓపెన్ అవుతుంది. కానీ, ఈ కొత్త ఏపీకే మెసేజ్ ఓపెన్ చేస్తే.. మీ ఫోన్‌కు హానికరమంటూ హెచ్చరిక చూపిస్తుంది. ఆ మెసేజ్‌కు బయపడి వెనక్కు వచ్చేసినా ఇబ్బంది ఉండదు. కానీ ఓపెన్ అని నొక్కితే మాత్రం ఇన్‌స్టాల్ ఆప్షన్ వస్తోంది. కేంద్రం పంపే మెసేజ్‌లలో ఇలా ఇన్‌స్టాల్ ఆప్షన్ రాదు. దానిని కూడా పట్టించుకోకుండా ఇన్‌స్టాల్ అని నొక్కితే మాత్రం క్షణాల్లో మన ఫోన్ హ్యాక్ అయిపోతుంది. ఇది చాలదన్నట్లు మన వాట్సాప్ గ్రూప్‌లలో సభ్యులందరికీ వెళ్లిపోతుంది. కొందరు ఇటువంటి మెసేజ్ మాకెందుకు పంపావంటూ గొడవపడిన సందర్భాలూ ఉన్నాయి. తాజాగా తెనాలిలో ఒక సాఫ్ట్‌వేర్ ఉద్యోగికి ఇదే తరహా మెసేజ్ రావడంతో.. తన ఖాతాలో ఉన్న రూ. 66 వేలు మాయమైపోవడం క్షణాల్లో జరిగిపోయాయి. అయితే తనకు జరిగిన మోసం వెంటనే తెలుసుకుని 1930 నంబర్‌కు సమాచారం అందించారు.

పవన్ కల్యాణ్ ప్రభుత్వ రుణ పథకం అంట..

రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఫొటో పెట్టి.. ఆయన ప్రభుత్వం ప్రవేశపెట్టిన రుణ పథకమంటూ.. ఇప్పుడు ప్రకటనలు వస్తున్నాయి. వడ్డీ లేకుండా ఆధార్ కార్డుపై రూ.లక్ష నుంచి రూ. 5 లక్షల వరకు రుణాన్ని పొందొచ్చంటూ అందులో పొందుపరిచారు. ఇది నమ్మి రిజిస్ట్రేషన్ చేసుకున్నాక వారి మోసాన్ని గ్రహించేలోపే మొత్తం దోచేస్తున్నారు. జిల్లాలో చాలామంది వారి బారిన పడి డబ్బు పోగొట్టుకున్న ఘటనలున్నాయి.

పారిశుధ్య కార్మికులకు రూ.20వేలు వేతనం ఇవ్వాలి

తాడేపల్లి (గుండిమెడ), మే 10, (ఆంధ్రజ్యోతి): పారిశుధ్య కార్మికులకు కనీస వేతన చట్టం ప్రకారం రూ.20వేలు వేతనం ఇవ్వాలని, సీఐటీయూ తాడేపల్లి మండలం నాయకులు పల్లె కృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు ఎంటీఎంసీ పరిధిలోని గుండిమెడ గ్రామంలో పారిశుధ్య కార్మికులను శనివారం ఉదయం కలిసి మే 20వ తేదీన జరుగు సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని కోరారు. ఈ సందర్భంగా కృష్ణ మాట్లాడుతూ తాడేపల్లి మండలంలోని వివిధ గ్రామాలు మంగళగిరి - తాడేపల్లి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో విలీనం అయినప్పటికీ పారిశుధ్య కార్మికులకు పనిభారం పెరిగింది కానీ, కనీస వేతన చట్టం ప్రకారం రూ.26 వేలు కార్మికులకు చెల్లించడం లేదని అన్నారు. కార్మికుల మెడకు ఉరితాళ్లుగా మారిన నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పారిశుధ్య కార్మికులు సుధాకర్, రవి, ఏసేష్, ఉషారాణి, జయంతి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా బొడ్డురాయి వార్షికోత్సవం

పెదనందిపాడు, మే 10(ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని నాగులపాడులో బొడ్డు రాయి 15వ వార్షిక వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. అర్చకులు స్వామికి విశేష పూజలు చేసి, ప్రత్యేకంగా అలంకరించారు. అన్నప్రసాదాలు వితరణ చేశారు.

లూథరన్ చర్చి వార్షికోత్సవం

పెదనందిపాడు, మే 10 (ఆంధ్రజ్యోతి): స్థానిక ఎస్సీ కాలనీలోని పరిశుద్ధ యోహాను లూథరన్ దేవాలయచర్చి 3వ వార్షిక వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. పాస్టర్ నేతల ప్రసాద్‌బాబు ప్రత్యేక ప్రార్థనలు చేసి, భక్తులకు దైవ సందేశాన్ని అందించారు. అనంతరం దాతలు, సంఘస్థుల సహకారంతో అన్నదానం చేశారు.

ఆరాధనోత్సవాలు ప్రారంభం

వట్టిచెరుకూరు, మే 10 (ఆంధ్రజ్యోతి): మండలపరిధిలోని లేమల్లెపాడు గ్రామంలోని వరాల సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆరాధన మహోత్సవాలు శనివారం ఉదయం స్వామి వారికి సుప్రభాత సేవ, పతాకావిష్కరణ, వినాయక పూజ వైభవంగా సాగాయి. ఈ సందర్భంగా ఆలయాన్ని రంగురంగుల విద్యుత్ దీపాలతో అలంకరించారు.

మొక్కజొన్న రైతు మృతి

దుగ్గిరాల, మే 10 (ఆంధ్రజ్యోతి): అగ్ని ప్రమాదంలో గాయపడిన రైతు నరసింహారావు మృతి ఆ కుటుంబంలో విషాదాన్ని మిగిల్చింది. దుగ్గిరాలలో మొక్కజొన్నచేలో చెలరేగిన మంటలతో తీవ్రంగా గాయపడిన రైతు తాడిబోయిన నరసింహారావు చికిత్స పొందుతూ మృతి చెందారు. గురువారం మధ్యాహ్నం మొక్కజొన్న కోతకోసిన అనంతరం మిగిలిన దంటుకు గుర్తుతెలియని వ్యక్తులు అనాలోచితంగా పెట్టిన నిప్పు ఓరైతు రైతు మృతికి కారణమైంది. నరసింహారావు కాలిపోతున్న పంటను కాపాడే ప్రయత్నంలో ముందుకు పడిపోవడంతో ఒళ్లుకాలి తీవ్ర గాయాలతో ఆస్పత్రి పాలైన విషయం విదితమే. గాయపడిన నరసింహారావును గుంటూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించగా చికిత్స పొందుతూ శనివారం మృతి చెందాడు. రైతుపొలంలోని రెండెకరాల మొక్కజొన్న పంట ప్రమాదంలో అగ్నికి ఆహుతై భారీ నష్టంతో బాధపడుతున్న రైతు కుటుంబంలో విషాదం నెలకొంది. మృతుడు నరసింహారావుకు భార్య ఇద్దరు కుమారులున్నారు.

విఘ్నేశ్వరస్వామి కల్యాణం



కళ్యాణంలో పాల్గొన్న దంపతులు

పెదనందిపాడు, మే 10(ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని గోగులమూడిలోని శ్రీసిద్ధిబుద్ధి విఘ్నేశ్వరస్వామి వార్షిక కల్యాణ వేడుకలు శనివారం కన్నుల పండువగా నిర్వహించారు. అర్చకులు ఇంకొల్లు గురునాథశర్మ స్వామి వారికి మహన్యాసపూర్వక ఏకాదశి రుద్రాభిషేక పూజలు చేసి, ప్రత్యేకంగా అంకరించారు. సాయంత్రం సిద్ధిబుద్ధి సమేత విఘ్నేశ్వరస్వామి వారి కల్యాణ మహోత్సవం కనుల పండువగా నిర్వహించారు.

తాడికొండ సీఐ దాడి చేశాడు

● మంగళగిరి రూరల్ స్టేషన్లో ఫిర్యాదు

గుంటూరు, మే 10 (ఆంధ్రజ్యోతి) : తాడికొండ సీఐ వాసు మంగళగిరి సమీపంలోని కాజా టోల్‌గేట్ వద్ద తమపై దౌర్జన్యం చేయడమే గాక దాడి చేశాడని కారు డ్రైవర్ కే సాయికుమార్ మంగళగిరి పోలీస్‌స్టేషన్లో ఫిర్యాదు చేశారు. టీడీపీ నాయకుడు కొమ్మినేని సాంబశివరావు కుమారుడిని కార్లో ఎక్కించుకుని వస్తుండగా కాజా టోల్‌గేట్ వద్ద తమ కారు టోల్ ఫీజు విషయంపై నిలిపించగా వెనుక నుంచి వచ్చిన సీఐ వాసు సైరన్ కొట్టగా స్పందించలేదని కారణంతో వచ్చి అద్దాలు మీద కొట్టి బెదిరించాడన్నారు. భయంతో అద్దం తీయకపోవడంతో మరింత ఆగ్రహం వ్యక్తం చేశారు అన్నారు. అద్దం దించడంతో తనపై దాడి చేసి కొట్టారన్నారు. డ్రైవర్ సాయికుమార్ మంగళగిరి రూరల్ పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు.

ముగిసిన రాష్ట్రస్థాయి చెస్ పోటీలు

గుంటూరు(తూర్పు), మే 10 (ఆంధ్రజ్యోతి): పెదకాకాని ఎస్ కల్యాణ మండపంలో రెండు రోజులుగా జరుగుతున్న అండర్-7 బాల, బాలికల రాష్ట్ర స్థాయి చదరంగపు పోటీలు శనివారంతో ముగిశాయి. ముగింపు కార్యక్రమంలో పలువురు ప్రముఖులు కోనేరు అశోక్, దామచర్ల శ్రీనివాస్, జీ మురళీకృష్ణ, కొల్లా సాంబశివరావు, షేక్ ఖాసిం, టోర్నమెంట్ చీఫ్ ఆర్బిటర్ ఎమ్ రాజీవ్, టోర్నమెంట్ డైరక్టర్ చక్రవర్తి తదితరులు పాల్గొని విజేతలకు పతకాలు, సర్టిఫికెట్స్ అందజేశారు. విజేతలు వచ్చే నెలలో ఒరిస్సాలో జరిగే జాతీయ పోటీల్లో పాల్గొంటారని నిర్వాహకులు తెలిపారు. బాలుర విభాగంలో యెషిల్, సౌర్య ఆర్యన్, బాలికల విభాగంలో సుదీక్ష, శాన్వి విజేతలుగా ఉన్నట్టు చెప్పారు.

దాహార్తిని తీర్చే దారేది..

● వేసవి ప్రారంభంలోనే గొంతెండుతున్న తీరు
● కానరాని ముందస్తు ప్రణాళికలు
● పెదనందిపాడు, నాగులపాడుకు మూడురోజులుగా తాగునీరు నిల్
● అధికారులు, పాలకుల నిర్లక్ష్యమే కారణం



అడుగంటిన వరగాని తాళ్లూరి వారి చెరువు



నాగులపాడు రక్షిత మంచినీటి పథకం

పెదనందిపాడు, మే 10(ఆంధ్రజ్యోతి): వేసవి ప్రారంభంలోనే గొంతు తడుపుకోవడానికి గుక్కెడు మంచినీటి కోసం నాగులపాడు, పెదనందిపాడు గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వరగాని చెరువు ద్వారా ఒక దశాబ్దకాలంగా పెదనందిపాడు, నాగులపాడుకు తాగునీటి సరఫరా జరుగుతుంది. అయితే ఈ ఏడాది వేసవి ప్రారంభం కాకముందే వరగాని చెరువులోని నీరు అడుగంటిపోయింది. రెండు గ్రామాల్లో సుమారు 12వేల మందికి పైగా ప్రజల దాహార్తిని తీర్చే చెరువు అడుగంటిపోతుందని, నీరు నింపాలని ప్రజలు, కొద్ది కాలంగా పాలకులు, అధికారుల దృష్టికి సమస్యను తీసుకెళ్లినప్పటికీ వారి మొర ఆలకించే వారే కరువయ్యారు. ప్రభుత్వం కొద్దిరోజుల క్రితం ప్రజల దాహార్తిని తీర్చేందుకు సాగునీటి కాలువల ద్వారా కేవలం తాగునీటి అవసరాల కోసం నీటిని విడుదల చేసింది. అధికారులు, ప్రజాప్రతినిధులు ముందస్తు ప్రణాళికలు లేకపోవడంతో నీటి ఎద్దడి తలెత్తిందని ప్రజలు వాపోతున్నారు. ప్రజల సమస్యలు పట్టని అధికార యంత్రాంగం చెరువుల వైపు కన్నెతి చూడలేదు. సాగర్ కాలువల ద్వారా కిందికి వృథాగా నీరుపోతున్నా అధికారులు మిన్నకుండిపోయారు కానీ చెరువులు నింపే ఆలోచన చేయకపోవడం ఆ గ్రామాల ప్రజలకు శాపంగా మారింది. తాగునీరు లేకపోవడం వల్ల ప్రజలు నీటిని కొనుగోలు చేసి గొంతు తడుపుకోవాల్సిన దుర్భర పరిస్థితి నెలకొంది. ఇదే అదునుగా వాటర్ ప్లాంటు యజమానులు తమ జేబులు నింపుకునే పనిలో నిమగ్నమయ్యారు. 20లీటర్ల క్యానుకు రూ.40లు వసూలు చేస్తున్నట్లు ప్రజలు తెలుపుతున్నారు.

నీటి కోసం ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలి

- గేరా పద్మ, నాగులపాడు



తాగునీటి కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం. ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలి. వేసవికి ముందే తాగునీటి చెరువులు నింపి ఉంటే సమస్య తలెత్తేది కాదు. ప్రజాప్రతినిధులు, అధికారులు చొరవ తీసుకుని ట్యాంకర్ల ద్వారా తాగునీరు సరఫరా చేయాలి.

పాఠశాల అభివృద్ధికి పూర్వ విద్యార్థుల కృషి అభినందనీయం

● మాజీ మంత్రులు మాకినేని, డొక్కా
● ఆనందోత్సాహాల నడుమ వజ్రోత్సవాలు
● పెద్ద సంఖ్యలో తరలివచ్చిన పూర్వ విద్యార్థులు



పాఠశాల వజ్రోత్సవ కేక్ కట్‌చేస్తున్న మాజీ మంత్రులు మాకినేని, డొక్కా

పెదనందిపాడు, మే 10(ఆంధ్రజ్యోతి): పాఠశాల అభివృద్ధిలో పూర్వ విద్యార్థుల కృషి అభినందనీయమని మాజీ మంత్రులు మాకినేని పెదరత్తయ్య, డొక్కా మాణిక్య వరప్రసాద్‌లు అన్నారు. మండల పరిధిలోని పాలపర్రు ఎస్ఎస్ జడ్పీ హైస్కూల్ వజ్రోత్సవాలను పూర్వ విద్యార్థులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్ని దానాల్లో కన్నా విద్యాదానం గొప్పదని అన్నారు.



స్థలదాత చెంచయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పిస్తున్న విశ్రాంత డీజీపీ మాలకొండయ్య, పూర్వ విద్యార్థి సంఘ నాయకులు

ప్రభుత్వ పాఠశాలలు ఆదరణ కోల్పోకూడదనే లక్ష్యంతో ప్రభుత్వంతో పాటు దాతలు, పూర్వ విద్యార్థులు ముందుకు వచ్చి పాఠశాలల అభివృద్ధికి చేయూతనందించాలని పిలుపునిచ్చారు. గ్రామాల్లో తల్లిదండ్రులకు ప్రభుత్వ పాఠశాలలపై అవగాహన కల్పించి విద్యార్థులను పాఠశాలల్లో చేర్చే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. తొలుత వజ్రోత్సవాలను ఏపీ మాజీ డీజీపీ ఎం మాలకొండయ్య జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. స్థల దాత అయిన ముద్దన చెంచయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం చిట్టినేని కోటేశ్వరరావు రచించిన పాలపుంత సంచికను, పెండ్యాల ప్రసాద్ రచించిన ది పబ్లిక్ స్పీకింగ్ స్కూల్ అనే పుస్తకాన్ని ఆవిష్కరించారు. పాఠశాల చైర్మన్‌గా చేసిన పలువురి చిత్రపటాలను ఆవిష్కరించారు. విజయవాడ బృందంచే భరతనాట్యం, దేవరపల్లి రాధికచౌదరిచే కోలాట కార్యక్రమాలు నిర్వహించారు. పలువురు ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. ఈ ఏడాది 10వ తరగతి ఫలితాల్లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థినికి కమ్మ సునీత, హరితలు రూ.10వేలు నగదు ప్రోత్సాహకాన్ని అందజేశారు. రూ.10లక్షల నగదును పాఠశాల అభివృద్ధి కోసం పూర్వపు విద్యార్థులంతా కలిసి పాఠశాల పేరున డిపాజిట్ చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఏఎస్పీ కాళహస్తి సత్యనారాయణ, ఎంఈవో ముద్దన శ్రీనివాసరావు, పూర్వపు విద్యార్థి సంఘ నాయకులు ముద్దన రమేష్, మెరిగల మణికుమార్, కమ్మ వెంకట్రావు, రావులపల్లి జగదీష్, పెద్ది రాజశేఖర్, ముద్దన సత్యనారాయణ, కమ్మ నాగమల్లేశ్వరరావు, బండ్లమూడి శివపార్వతి, కాంద్రు శ్రీలక్ష్మీ, నార్నె కవిత, డాక్టర్ కోటేశ్వరరావు, ముద్దన మహేష్, దొప్పలపూడి రమేష్‌బాబు, జంపని రామారావు, తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా శ్రీనాగేశ్వరస్వామి కల్యాణోత్సవం



దుగ్గిరాల శివాలయంలో కల్యాణోత్సవాల్లో బాగంగా పూజల్లో పాల్గొన్న దంపతులు

దుగ్గిరాల, మే 10 (ఆంధ్రజ్యోతి) : దుగ్గిరాలలోని శ్రీగంగాపార్వతీ సమేత శ్రీనాగేశ్వరస్వామి కల్యాణోత్సవాలు రెండోరోజు శనివారం ఘనంగా నిర్వహించారు. ఆలయ అర్చకుడు నాగేశ్వరం యుగంధర్‌శర్మ నేతృత్వంలో ఉదయం గం.6.30ని.లకు నిత్యహోమం, స్వామికి అభిషేకాలు, అమ్మవారికి కుంకుమపూజ నిర్వహించారు. సాయంత్రం గం.7.35ని.లకు వాసిరెడ్డి సుధాకర్, పద్మ దంపతులచే స్వామివారి కల్యాణం జరిపించారు. భక్తులు స్వామి వారి కల్యాణోత్సవం తిలకించేందుకు వచ్చిన భక్తులతో ఆలయప్రాంగణం కళకళలాడింది. మహిళలు పెద్ద సంఖ్యలో అమ్మవారి కుంకుమపూజ, స్వామివారి కల్యాణోత్సవంలో పాల్గొన్నారు. కార్యనిర్వహణాధికారి శ్రీనివాస వర్మ పర్యవేక్షణలో కల్యాణానంతరం భక్తులకు తీర్థప్రసాదాలను అందించారు. మరో రెండు రోజుల పాటు ఉత్సవాలు కొనసాగునున్నట్లు ఈవో తెలిపారు.

ఇప్పటంలో సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత



సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేస్తున్న టీడీపీ గ్రామ అధ్యక్షుడు పిచ్చయ్య తదితరులు

తాడేపల్లి (ఇప్పటం), మే 10, (ఆంధ్ర జ్యోతి): సీఎం చంద్రబాబు నాయుడు మంత్రి నారా లోకేశ్ సహకారంతో ఎంటీఎంసీ పరిధిలోని ఇప్పటం గ్రామంలో ముగ్గురికి సీఎం సహాయ నిధి చెక్కులను శనివారం టీడీపీ గ్రామ అధ్యక్షుడు శంకరశెట్టి పిచ్చయ్య ఆధ్వర్యంలో అందజేశారు. డబ్బెర చిట్టెమ్మకు రూ.35947, అమిరిశెట్టి పాండుకు రూ.345547, కొల్లి భాగ్యలక్ష్మికి రూ.59786 అందజేశారు. కార్యక్రమంలో శంకరశెట్టి పిచ్చయ్య, జెముడుగాని రత్తయ్య, సాధు కొండయ్య, గాజుల రాంబాబు, గాజుల నగేష్, జనసేన నేతలు పాల్గొన్నారు.

కనుల పండువలా అష్టమ వార్షిక బ్రహ్మోత్సవాలు



రథోత్సవాన్ని ప్రారంభిస్తున్న రుత్వికులు

పొనుగుపాడు (ఫిరంగిపురం), మే 10 (ఆంధ్రజ్యోతి): మండలంలోని పొనుగుపాడు గ్రామంలో శనివారం నాటికి మూడు రోజులుగా జరుగుతున్న శ్రీసీతారామచంద్ర స్వామి, శ్రీదేవి భూదేవి సమేత శ్రీకళ్యాణ వేంకటేశ్వర స్వామి, శ్రీఆంజనేయ స్వామి వార్ల దేవస్థానం అష్టమ వార్షిక బ్రహ్మోత్సవాలు కనుల పండువలా జరిగాయి. ఉదయం నుంచి శ్రీసీతారాముల కల్యాణం, శ్రీవేంకటేశ్వర స్వామి కల్యాణం నిర్వహించారు.

జై శ్రీరామ్.. గోవింద గోవింద అంటూ వందలాది మంది భక్తులు సాయంత్రం 7 గంటలకు స్వామి రథాన్ని గ్రామోత్సవం నిర్వహించారు. రథోత్సవం వద్ద కోలాహలం గా సాంస్కృతిక కార్యక్రమాలు వెల్లువెత్తాయి. గ్రామస్థుడు కొంగర నాగేశ్వరరావు రూ.7 లక్షలతో రథాన్ని తయారు చేసి విద్యుత్ దీపాలంకరణతో అలంకరింప చేయగా భక్తులకు ఎంతగానో ఆకట్టుకుంది. ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన రాష్ట్ర నాటక అకాడమి చైర్మన్ గుమ్మడి గోపాలకృష్ణను ఈవో జక్క శ్రీనివాసరావు, మెట్రో జర్నలిస్టు సుబ్బారావు, పోస్టుమాస్టర్ సూర్యనారాయణ తదితర పెద్దలు సన్మానించారు. కార్యక్రమాలను పూజారి రాఘవాచార్యులు, కమిటీ పెద్దలు రామ కోటేశ్వరరావు, బాలరాజు, రాధాకృష్ణ మూర్తి, తదితర పెద్దలు పర్యవేక్షించారు.



కేరళ బేతాళ నృత్యం

సబ్సీడీపై పశువుల దాణా పంపిణీ



పశువుల దాణాను పంపిణీ చేస్తున్న టీడీపీ నేతలు

తుళ్లూరు, మే 10(ఆంధ్రజ్యోతి): యాభైశాతం సబ్సీడీపై పశువుల దాణాను తుళ్లూరు పశువైద్యశాలలో శనివారం పంపిణీ చేశారు. వేసవిలో పాడి పశువులకు పచ్చిగొట్ట లభించకపోవటంతో ప్రభుత్వం మూడు నెలలపాటు దాణాను సబ్సీడీపై పంపిణీ చేయటానికి నిర్ణయించింది. టీడీపీ నేతలు పశు యజమానులకు సబ్సీడీ దాణా కట్టలను అందజేశారు. కూటమి ప్రభుత్వంలో అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతున్నట్టు నేతలు స్పష్టం చేశారు. ప్రభుత్వ పథకాలు పేదలకు అందే విధంగా పార్టీ శ్రేణులు పని చేస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి దామినేని శ్రీనివాసరావు, బండ్ల పట్టాభిరామయ్య, జమ్ముల అనిల్ కుమార్, జమ్ముల హరికిరణ్(బాబి), పశు వైద్యాధికారి మురళీకృష్ణ, సిబ్బంది పాడి పశువుల యజమానులు పాల్గొన్నారు.

20న జరుగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలి



ప్రాతూరులో కార్మిక సంఘాల సమావేశం

తాడేపల్లి (ప్రాతూరు), మే 10 (ఆంధ్రజ్యోతి): కార్మికులు పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలు అమలుచేయాలని నాలుగు లేబర్ కోడ్‌లు రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 20న జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని కార్మిక కర్షక సంఘాల ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన సమావేశంలో తీర్మానించారు. ఏపీ రైతు సంఘం తాడేపల్లి మండల నాయకులు మునునూరు సుహాస్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఏపీ రైతు సంఘం గుంటూరు జిల్లా అధ్యక్షుడు జొన్నా శివశంకర్ మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చాక కార్మిక హక్కులను కాలరాసిందన్నారు. వ్యవసాయ రంగాన్ని నిర్వీర్యం చేసే విధంగా దేశ వ్యాప్తంగా రైతులను ఇబ్బందుల పాలు చేసే విధంగా మూడు నల్లచట్టాలను తీసుకువచ్చిందన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కనీస వేతన చట్టం ప్రకారం రూ.26వేలు కార్మికులకు వర్తింపజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటియూసీ ఏరియా నాయకులు కంచర్ల కాశయ్య, రైతు సంఘం తాడేపల్లి మండల నాయకులు దొంతిరెడ్డి వెంకటరెడ్డి, సీపీఎం మండల కార్యదర్శి పల్లె కృష్ణ, అమ్మిశెట్టి రంగారావు తదితరులు పాల్గొన్నారు.

లేబర్ కోడ్‌లను ఉపసంహరించుకోవాలి

తుళ్లూరు, (మందడం), మే 10 (ఆంధ్రజ్యోతి): కార్మికులు కట్టు బానిసలుగా మార్చే లేబర్ కోడ్‌లు ఉపసంహరించుకోవాలంటూ మందడంలో శనివారం పారిశుధ్య కార్మికులు పని విరామ సమయంలో నిరసన వ్యక్తం చేశారు. సీఐటీయూ రాజధాని డివిజన్ అధ్యక్షుడు రవి ఆధ్వర్యంలో కార్మికులు ఈ నిరసన కార్యక్రమం నిర్వహించారు. మే 20న జరిగే సమ్మెను జయప్రదం చేయాలన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాల్లో మాతృ వందనం



అంగన్‌వాడీ సెంటర్‌లో చిన్నారులను ఆశీర్వదిస్తున్న తల్లులు

తాడేపల్లి (పెనుమాక), మే 10, (ఆంధ్రజ్యోతి): ఎంటీఎంసీ పరిధిలోని పెనుమాక అంగన్‌వాడీ సెంటర్‌లో శనివారం మాతృ వందనం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు తమ తల్లులకు పాదాభివందనం చేసి వారి ఆశీస్సులు తీసుకున్నారు. పలువురు మాట్లాడుతూ చిన్నారులు ఇప్పటినుంచే క్రమశిక్షణతో మెలుగుతూ ఉన్నతస్థాయిలో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మహిళా పోలీసులు అరుణిమ, మరియకుమారి, ఏఎన్ఎం భువనేశ్వరి, అంగన్‌వాడీలు సరళ, జెసింత, కిరణ్మయి, అన్నామణి, వెంకటలక్ష్మి, నాగమల్లేశ్వరి, ఆశాలు జ్యోతి, జయప్రభ తదితరులు పాల్గొన్నారు.

● తుళ్లూరు, మే 10 (ఆంధ్రజ్యోతి): తుళ్లూరు అంగన్వాడీ కేంద్రం -4లో మదర్స్ డేను పురస్కరించుకొని శనివారం మాతృ వందనం కార్యక్రమం నిర్వహించారు. అంగన్వాడీ సూపర్‌వైజర్ శ్రీలత పాల్గొన్నారు. ఈ సందర్భంగా తల్లులను సన్మానించారు.

యువతలో పట్టుదల, క్రమశిక్షణకు క్రీడలు తోడ్పాటు

● రాష్ట్రపద్మశాలీకార్పొరేషన్ చైర్మన్ నందం అబద్దయ్య
● దుగ్గిరాల జిల్లాస్థాయి క్రికెట్ టోర్నీ ప్రారంభం



దుగ్గిరాలలో తారకరామా అసోసియేషన్ జిల్లాస్థాయి క్రికెట్ టోర్నీ ప్రారంభిస్తున్న నందం అబద్దయ్య, కిరణ్‌చంద్, శ్రీఅనిత తదితరులు

దుగ్గిరాల, మే 10 (ఆంధ్రజ్యోతి): యువతలో పట్టుదల క్రమశిక్షణకు క్రీడలు తోడ్పడతాయని పద్మశాలీ కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ నందం అబద్దయ్య అన్నారు. దుగ్గిరాలలోని డాక్టర్ కొత్త రఘురామయ్య మెమోరియల్ డిగ్రీ కళాశాల క్రీడా ప్రాంగణంలో జరిగిన తారకరామా అసోసియేషన్ క్రికెట్ పోటీలను అబద్దయ్య శనివారం ప్రారంభించారు. అబద్దయ్య మాట్లాడుతూ మంగళగిరిలో మంత్రి నారా లోకేశ్ మంగళగిరి ప్రీమియర్‌లీగ్‌ను ఏర్పాటు చేసి, క్రీడాకారులను ప్రోత్సహిస్తూ వచ్చారని, యువతకు ఉపాధి కల్పించడంలో నారా లోకేశ్ తనదైన మార్కు చూపిస్తున్నారన్నారు. అదేస్ఫూర్తితో దుగ్గిరాలలోనూ యువతను క్రికెట్ పోటీలు నిర్వహించడం అభినందనీయమన్నారు. మంగళగిరి ఏఎంసీ చైర్మన్ జవ్వాది కిరణ్‌చంద్ మాట్లాడుతూ నారా లోకేశ్ యువగళంతో యువతలో ఆత్మస్థైర్యం నింపారని, యువత క్రీడల్లోనూ సత్తాచాటి, లక్ష్యాలను సాధించేందుకు దృఢనిశ్చయంతో ముందుకు సాగాలన్నారు. ఎంపీపీ జబీన్ మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసంతోపాటు దేహదారుఢ్యాన్ని పెంచుతాయన్నారు. టీడీపీ మండల అధ్యక్షురాలు కేసంనేని శ్రీఅనిత, జనసేన మండల అధ్యక్షుడు పసుపులేటి శ్రీనివాసరావు, ఎద్దు శివమణి, సర్పంచ్ బాణావత్ కుషీబాయి, పాటిబండ్ల కృష్ణప్రసాద్, తాడిబోయిన రామకృష్ణ, మాజీ ఎంపీపీలు వెనిగళ్ళ శ్రీకృష్ణప్రసాద్, ఉన్నం ఝాన్సీరాణి, గద్దె శ్రీనివాస్, వల్లూరు నరసింహారావు, నక్కా చిరంజీవి, దేవరపల్లి చంటి, ఎంపీటీసీలు కొప్పుల మధుబాబు, విశ్వనాధపల్లి శివకుమార్, మాజీసర్పంచ్‌లు నాయుడు బాబూరావు, కొరిటాల సురేష్, నందిపాటి జోగారావు జిల్లా బీజేపీ మాజీకార్యదర్శి కొంగర జోగేంద్రప్రసాద్, కోనేరు మల్లికార్జున ప్రసాద్, పసుపులేటి రవియాదవ్, వాసిరెడ్డి వినోద్ తదితరులు పాల్గొన్నారు.

పీహెచ్‌సీ పరిధిలో జిల్లా ఇన్‌చార్జ్ వైద్యాధికారి తనిఖీ



తుళ్లూరు సచివాలయం-2లో తనిఖీలు చేస్తున్న జిల్లా ఇన్‌చార్జ్ వైద్యాధికారి శ్రావణ్‌బాబు

తుళ్లూరు, మే 10 (ఆంధ్రజ్యోతి) జిల్లా ఇన్‌చార్జ్ వైద్య అధికారి, ఇమ్యూనేజేషన్ అధికారి శ్రావణ్‌బాబు తుళ్లూరు పీహెచ్‌సీ పరిధిలోని తుళ్లూరు-2, అనంతవరం సచివాలయాలను శనివారం ఆకస్మికంగా తనిఖీ చేసి, సిబ్బందికి తగు సూచనలు సలహాలు ఇచ్చారు. ఏఎన్ఎంల ఫీల్డ్ రికార్డుని, వ్యాక్సిన్ రిపోర్ట్సు, సీడీ-ఎన్‌సీడీ సర్వే, పీఎంఎంజేవై సర్వే వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎండాకాలం ప్రజలకు వడదెబ్బ తగలకుండా తగు సూచనలు చేసి, చర్యలు తీసుకోవాలి శ్రావణ్‌బాబు సిబ్బందికి సూచించారు. ఓఆర్ఎస్ కార్నర్ ఉదయం 11 గంటల లోపే వ్యాక్సిన్ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇమ్యూనేజేషన్ జిల్లా సూపర్‌వైజర్ వీఎస్ఆర్ శాస్త్రి, సీహెచ్‌వో వెంకటరమణ, హెల్త్ సూపర్‌వైజర్ కె.నరసింహారావు, హెల్త్ అసిస్టెంట్ ఎస్కే. కరీముల్లా, ఏఎన్ఎంలు, ఆశాలు పాల్గొన్నారు.

మాదకద్రవ్యాల అనర్థాలపై అవగాహన, ప్రదర్శన



అవగాహన ప్రదర్శన నిర్వహిస్తున్న ప్రొహిబిషన్ పోలీసులు

తాడేపల్లి (వడ్డేశ్వరం), మే 10, (ఆంధ్రజ్యోతి): మంగళగిరి ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని తాడేపల్లి మండలం వడ్డేశ్వరంలో శనివారం మాదకద్రవ్యాల వల్ల కలిగే అనర్థాలపై గ్రామంలో, కేఎల్‌యూ పరిసర ప్రాంతాల్లో ఎక్సైజ్ సిబ్బంది, అధికారుల ఆధ్వర్యంలో అవగాహన ప్రదర్శన నిర్వహించారు. విద్యార్థులను, ప్రజలను చైతన్య పరుస్తూ మాదకద్రవ్యాలకు ప్రతిఒక్కరూ దూరంగా ఉండాలని మంచి జీవితం గడపాలని విజ్ఞప్తి చేస్తూ ప్రజలను చైతన్యవంతులను చేశారు. కార్యక్రమంలో మంగళగిరి ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ వీరాంజనేయులు, సిబ్బంది, ఏ పద్మజ, తదితరులు, స్థానిక విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొని ప్లకార్డులు చేతబూని ప్రదర్శన నిర్వహించారు.

విశ్రాంత డీజీపీ మాలకొండయ్యకు సత్కారం



విశ్రాంత డీజీపీ ఎం మాలకొండయ్యను సత్కరిస్తున్న కళాశాల పాలకవర్గ సభ్యులు

పెదనందిపాడు, మే, 10(ఆంధ్రజ్యోతి): స్థానిక పీఏఎస్ కళాశాలను ఆంధ్రప్రదేశ్ విశ్రాంత డీజీపీ ఎం మాలకొండయ్య శనివారం సందర్శించారు. కళశాలలో విద్యార్థులకు కల్పిస్తున్న వసతులను అడిగి తెలుసుకున్నారు. గ్రామీణ ప్రాంతంలో కార్పొరేట్‌స్థాయిలో విద్యార్థులకు విద్యనందిస్తున్న కళాశాల పాలకవర్గ సభ్యులను, అధ్యాపకులను ప్రత్యేకంగా అభినందించారు. మాలకొండయ్యను కమిటీ సభ్యులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యక్షుడు కాళహస్తి సత్యనారాయణ(విశ్రాంత ఏఎస్పీ), సభ్యులు నర్రా బాలకృష్ణ, నర్రా వీరయ్య, ప్రిన్సిపాల్ జీ వీరరాఘవయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

పది విద్యార్థులకు యూటీఎఫ్ సత్కారం

గుంటూరు (విద్య) మే 10 (ఆంధ్రజ్యోతి) : పదవ తరగతిలో పాఠశాల స్థాయిలో అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను యూటీఎఫ్ నాయకులు శనివారం సత్కరించారు. విద్యార్థుల గృహాలను యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.వెంకటేశ్వర్లు, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు యు.రాజశేఖరరావు, ఎం.కళాధర్ తదితరులు సందర్శించారు. ప్రత్తిపాడు మండలంలోని కోయవారిపాలెం, తిక్కిరెడ్డిపాలెం, ప్రత్తిపాడు, మల్లాయపాలెం, వంగిపురం, గొట్టిపాడు, చిన్నకొండ్రుపాడు, యనమదల గ్రామంలో పర్యటించి స్కూల్ ఫస్ట్ వచ్చిన విద్యార్థులను సత్కరించారు.. ప్రైవేటు పాఠశాలల పిల్లల మార్కులకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో ఫస్ట్ ర్యాంకు సాధించడం హర్షనీయమని రాష్ట్ర అధ్యక్షుడు వెంకటేశ్వర్లు అన్నారు కార్యక్రమంలో రాష్ట్ర ప్రచురణల కమిటీ చైర్మన్ ఎం హనుమంతరావు, రాష్ట్ర కార్యదర్శి మనోహర్, జిల్లా కార్యదర్శులు ఎండి షకీలా బేగం, కే.ప్రేమ్ కుమార్, ఎం.గోవిందు, మండల అధ్యక్షుడు రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

తెనాలి వార్తలు

◆ తెనాలి ◆ పొన్నూరు

గ్రీవెన్స్‌ను సద్వినియోగం చేసుకోవాలి: తహసీల్దార్

కొల్లిపర, మే 10(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రం కొల్లిపర శ్రీజనార్ధనస్వామి ఆలయ సమీపంలో సోమవారం ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 వరకు ప్రజా సమస్యల పరిష్కార వేదికను నిర్వహించనున్నట్లు తహసీల్దార్ సిద్ధార్థ తెలిపారు. శనివారం మండల కేంద్రం కొల్లిపరలో గ్రీవెన్స్‌కు సంబంధించిన ఏర్పాట్లను తహసీల్దార్ సిద్ధార్థ, ఎంపీడీవో విజయలక్ష్మితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా సిద్ధార్థ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ హాజరుకానున్నారని, ప్రజల నేరుగా తమ సమస్యలను ఆయనకు తెలియజేయవచ్చునన్నారు. మండల, డివిజనల్ స్థాయి అధికారులు కూడా ఈ కార్యక్రమానికి హాజరుకానున్నట్లు తెలియజేశారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి.

కొలతల మేరకే కూలీల వేతనం..

కొల్లిపర, మే 10(ఆంధ్రజ్యోతి): మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పనుల్లో పాల్గొనే కూలీలకు కొలతలు బట్టి వేతనం ఇవ్వనున్నట్లు ఏపీవో వెంకయ్య అన్నారు. శనివారం మండలంలోని వల్లభాపురం, మున్నంగి, అత్తోట, కొల్లిపర, దంతలూరు తదితర గ్రామాల్లో నిర్వహిస్తున్న ఉపాధిహామీ పనులను ఆయన పరిశీలించారు. కూలీలకు తగిన సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ సందర్భంగా వెంకయ్య మాట్లాడుతూ ఉపాధిహామీ పనులను నిర్ణీత సమయంలో పూర్తి చేయాలన్నారు. కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్‌లు వల్లభాపురం బుజ్జిబాబు, కోటేశ్వరరావు, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

వైద్యుల సలహా మేరకు మందులు వాడుకోవాలి

● వైద్యాధికారి సుమంత్

కొల్లిపర, మే 10(ఆంధ్రజ్యోతి): దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులు వైద్యుల సలహా మేరకు మందులను వాడుకోవాలని వైద్యాధికారి సుమంత్ అన్నారు. శనివారం కొల్లిపరలో వైద్యాధికారులు ఫామిలీ ఫిజీషియన్ కాన్సెప్ట్ క్యాంపును నిర్వహించారు. వైద్యాధికారులు రోగులకు వైద్యపరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేసి తగిన సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ సందర్భంగా సుమంత్ మాట్లాడుతూ బీపీ, షుగర్ వ్యాధిగ్రస్తులు ప్రతి నెల వైద్యపరీక్షలు చేయించుకోవడం మంచిదన్నారు. మెడికల్ క్యాంపులో వైద్యపరీక్షలు చేయించుకోవడం వలన దీర్ఘకాలిక రోగాలను గుర్తించవచ్చునన్నారు. ఎఫ్‌పీసీ క్యాంపులో మంచంలో ఉన్నవారికి కూడా ఇంటికి వెళ్ళి వైద్యసదుపాయం కల్పించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ శ్రీనివాసరావు, ఏఎన్ఎం లక్ష్మి, డీఈవో బొమ్ము కోటిరెడ్డి, ఆశా కార్యకర్తలు మల్లేశ్వరి, పద్మ, జయప్రద తదితరులు పాల్గొన్నారు.

పూజల్లో పాల్గొనడం సంతోషంగా ఉంది

● మంత్రి మనోహర్

తెనాలిరూరల్, మే10(ఆంధ్రజ్యోతి): గ్రామదేవత గంగానమ్మ తల్లిని దర్శించి ప్రత్యేక పూజలు జరపడం సంతోషంగా ఉందని రాష్ట్ర పౌరసరఫరాలశాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ చెప్పారు. శనివారం మండలంలోని కొలకలూరులో కొలువుదీరి ఉన్న గంగానమ్మతల్లి ఆలయం 16వ వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక పూజల్లో మంత్రి మనోహర్ పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. తొలుత ఆలయానికి విచ్చేసిన మంత్రి మనోహర్‌ను ఆలయ నిర్వాహక కమిటీ సభ్యులు సాదరంగా ఆహ్వానించి అమ్మవారి దర్శనం అనంతరం మొక్కును బహూకరించారు. కార్యక్రమంలో పలువురు కూటమి నాయకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

పద్మావతికి మంత్రి మనోహర్ నివాళి



నివాళులు అర్పిస్తున్న మంత్రి మనోహర్

తెనాలి మారీసుపేట, మే 10(ఆంధ్రజ్యోతి): జిల్లా ఆర్యవైశ్య సంఘ మాజీ అధ్యక్షుడు, తెనాలి మునిసిపల్ మాజీ చైర్మన్ పెండేల వెంకట్రావు సతీమణి పద్మావతి (70) మృతి బాధాకరమని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు. శనివారం స్థానిక మారీసుపేటలోని పెండేల వెంకట్రావు స్వగృహానికి మంత్రి మనోహర్ వెళ్లి పద్మావతి మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వెంకట్రావుకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. కార్యక్రమంలో కూటమి శ్రేణులు పాల్గొన్నాయి.

పేదలకు అన్నదానం



పేదలకు ఆహారం పంపిణీ చేస్తున్న సాలిగ్రామ మఠం ట్రస్ట్ సభ్యులు

తెనాలి మారీసుపేట, మే 10 (ఆంధ్రజ్యోతి): పేదలకు అన్నదాన కార్యక్రమాన్ని శ్రీసాలిగ్రామ మఠం ట్రస్ట్ సభ్యులు నిర్వహించారు. శనివారం స్థానిక మారీసుపేట రైల్వేస్టేషన్ రోడ్డులోని శ్రీశివలింగేశ్వర స్వామి భక్త బృందం సేవా సమితీ కార్యాలయం వద్ద శ్రీసాలిగ్రామ మఠం ట్రస్ట్ సభ్యులు శ్రీతిరుమల తిరుపతి దేవస్థాన దాస సాహిత్య ప్రాజెక్ట్ గుంటూరు కృష్ణా జిల్లాల అధ్యక్షుడు గడ్డిపాటి శ్రీనివాసరావు, ఉమారాణి దంపతుల 40వ వివాహ వార్షికోత్సవం సందర్భంగా కుటుంబసభ్యులు పేదలకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో కుర్రా శ్రీను, డాక్టర్ బిందులక్ష్మి, డాక్టర్ నికిత, ముద్దాభక్తుని రమణయ్య, గోపు రామకృష్ణ, ప్రభారాణి, సావిత్రి, లోకనాథం, రాజేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

కన్నుల పండువలా పొన్నమాను సేవ



శ్రీకృష్ణుడి అలంకారంలో సాక్షి భావనారాయణస్వామి

పొన్నూరుటౌన్, మే 10(ఆంధ్రజ్యోతి): సాక్షి భావనారాయణ స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా శనివారం భావనారాయణ స్వామి శ్రీకృష్ణుడు అలంకారంలో భక్తుల పూజలందుకున్నారు. ఉత్సవాలలో భాగంగా సుందర వల్లీ రాజ్యలక్ష్మీ సమేత సాక్షి భావనారాయణ స్వామి ఉత్సవమూర్తులకు ఆలయంలో తిరుమంజనోత్సవం జరిగింది. సాయంత్రం రుక్మిణీ, సత్యభామ సమేత శ్రీకృష్ణుడిగాఉత్సవ మూర్తులను అలంకరించారు. కాళీయ మర్ధన అలంకారంలో ఉన్న శ్రీ కృష్ణుడి స్వరూపాన్ని చూసేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. సర్వాంగ సుందరంగా అలంకరించిన పొన్న వృక్ష వాహనంపై శ్రీకృష్ణుడి విగ్రహాన్ని ప్రతిష్టించి నగరోత్సవం నిర్వహించారు. ఉత్సవాలను వీక్షించేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి తరలివచ్చారు.

పచ్చిరొట్ట పైర్లతో భూసారం పెంపు

తెనాలి రూరల్, మే 10(ఆంధ్రజ్యోతి): వేసవి దుక్కులు చేపట్టి భూసారం పెంచుకునేందుకు పచ్చిరొట్ట లేదా అపరాల సాగు చేపట్టాలని మండల వ్యవసాయాధికారి జి.ప్రేమసాగర్ చెప్పారు. శనివారం వ్యవసాయమార్కెట్‌లోని ఏవో కార్యాలయంలో రైతులనుద్దేశించి పలు సూచనలు చేశారు. రబీలో జొన్న, మొక్కజొన్న కోతలు ముగిసిన భూముల్లో వేసవి దుక్కులు దున్నించాలన్నారు. భూసారం వృద్ధి చెందేందుకు అపరాలు అనగా మినుము, పెసర, లేదా జీలుగ, జనుము పంటలు వేసి పూతదశలో భూమిలో కలియదున్నితే నత్రజని, భాస్వరం వంటి పోషకాలు వృద్ధిచెంది తదుపరి పంటలకు అందుతుందన్నారు. రైతులంద రూ తప్పనిసరిగా సాగుచేపట్టాలని కోరారు. రైతులందరూ తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ పూర్తిచేసుకోవాలన్నారు. ప్రభుత్వం ఈ ఏడాది నుండి అన్నదాత సుఖీభవ కార్యక్రమాన్ని చేపట్టనుందని దీనికిగానూ ఆన్‌లైన్‌లో వెబ్‌లాండ్‌లో ఉన్న పొలాలను వెరిఫికేషన్ ప్రక్రియను ఈ నెల 20లోగా పూర్తి చేసుకోవాలన్నారు.

రాజధానికి ధీటుగా తెనాలి మునిసిపాలిటీ

● రూ. 40 కోట్లతో నూతన భవన నిర్మాణం

● నమూనాలను పరిశీలించిన మంత్రి మనోహర్



అధికారులతో చర్చిస్తున్న మంత్రి మనోహర్

తెనాలి మారీసుపేట, మే 10 (ఆంధ్రజ్యోతి): ఆంధ్రుల రాజధాని అమరావతి పునఃనిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయని తెనాలి మునిసిపాలిటీ నూతన భవనం నిర్మాణం కూడా రాజధాని భవనాలను తలపించేలా అధునాతన టెక్నాలజీతో నిర్మించుకుందామని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు. శనివారం పురపాలక సంఘ కార్యాలయంలో పురపాలకసంఘ భవనానికి నమూనాలను మంత్రి మనోహర్ ఇంజనీరింగ్ అధికారులతో కలసి పరిశీలించారు. 65 ఏళ్లనాటి పురపాలక సంఘ కార్యాలయం శిథిలవస్థకు చేరడంతో నూతన భవన నిర్మాణానికి అవసరమైన ప్రణాళికతో మంత్రి అధికారులతో కలసి చర్చించారు. ఈ సందర్భంగా మనోహర్ మాట్లాడుతూ అభివృద్ధి చెందిన నగరాలకు ధీటుగా తెనాలి పట్టణాన్ని అభివృద్ధి చేస్తున్నామన్నారు. అందుకు అనుగుణంగా అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. మునిసిపల్ భవనం పెచ్చులూడుతూ శిథిలావస్థకు చేరడంతో నూతనభవనాన్ని నిర్మించేందుకు ప్రభుత్వం నుండి అన్ని అనుమతులు తీసుకున్నామన్నారు. ఇందుకుగాను రూ. 40 కోట్లు కేటాయించామని వాటి ద్వారా అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో మునిసిపల్ భవనాన్ని నిర్మించనున్నట్లు ఆయన చెప్పారు. జూన్ మొదటి వారానికి పురపాలకసంఘంలోని వివిధ విభాగాలను మహాత్మాగాంధీ మునిసిపల్ కూరగాయల మార్కెట్ కాంప్లెక్స్‌లోకి తాత్కాలికంగా మారుస్తున్నట్లు చెప్పారు. తదుపరి మునిసిపల్ భవనాన్ని కూల్చి నూతన భవననిర్మాణానికి శంకుస్థాపన చేసి వెంటనే పనులు ప్రారంభిస్తామని వివరించారు. పురపాలక సంఘ సేవలకు వచ్చే ప్రజలకు తాత్కాలిక భవనంలో ఎటువంటి ఇబ్బందులు కలగకుండా మౌలిక సదుపాయాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. ప్రజలందరూ ఈ భవనాల మార్పును గమనించి సహకరించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో మునిసిపల్ చైర్‌పర్సన్ తాడిబోయిన రాధిక, కమిషనర్ బండి శేషన్న, డీఈ ఏ శ్రీనివాసరావు, ఆర్‌వో రాం ప్రసాద్, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఫుట్ ఓవర్ బ్రిడ్జ్ నిర్మాణానికి పరిశీలన

తెనాలి మునిసిపల్ మార్కెట్ నుండి చెంచుపేట వరకు ఫుట్ ఓవర్ బ్రిడ్జ్ నిర్మాణానికి రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ అధికారులతో కలసి పరిశీలించారు. నిత్యం రద్దీగా ఉండే కూరగాయల మార్కెట్ ప్రాంతంలో రోజూ ట్రాఫిక్ సమస్యలతో ప్రజలు రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నారని ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం కోసం ఫుట్ ఓవర్ బ్రిడ్జ్ నిర్మించాలన్న ప్రణాళికతో సాధ్యాసాధ్యాలపై ఇంజనీరింగ్ అధికారులతో కలసి క్షేత్రస్థాయిలో పరిశీలించి చర్చించారు. త్వరలోనే ప్రణాళికలను రూపొందించాలని అధికారులను మంత్రి ఆదేశించారు. కార్యక్రమంలో పలు శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

మారీసుపేటలో పారిశుధ్య పనుల తనిఖీ

మారీసుపేటలో పారిశుధ్య పనులను మంత్రి నాదెండ్ల మనోహర్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంలో రోడ్లపై పారుతున్న మురుగునీటిని చూసి మంత్రి అధికారుల నిర్లక్ష్యంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కాలువల్లో మురుగునీరు పారుదల లేక రోడ్డుపైకి చేరడం, పారిశుధ్యం అధ్వానంగా ఉండటం గమనించిన ఆయన అధికారులపై మండిపడ్డారు. అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టి సమస్యను పరిష్కరించి పారిశుధ్యం మెరుగు పరిచి ప్రజలకు అసౌకర్యం కలగకుండా చూడాలని మంత్రి ఆదేశించారు. కార్యక్రమంలో పలు శాఖల అధికారులు, సిబ్బంది, కూటమి శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.



అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న మంత్రి మనోహర్

పొన్నూరు-చందోలు రహదారికి మోక్షం

● ఆరు కిలోమీటర్ల రహదారికి రూ.8కోట్లు

● 8 ఏళ్ల నిరీక్షణకు తెర



పొన్నూరు-చందోలు రహదారి పనులు నిర్వహిస్తున్న ఎక్స్‌కవేటర్

పొన్నూరుటౌన్, మే 10(ఆంధ్రజ్యోతి): పొన్నూరు నుంచి చందోలు వెళ్లే ప్రధాన రహదారికి ఎట్టకేలకు మోక్షం లభించింది. గత 8 ఏళ్లగా రహదారి నిర్మాణం కోసం ప్రజల నిరీక్షణకు తెరపడింది. పొన్నూరు నుంచి బాపట్ల జిల్లా చందోలు గ్రామానికి వెళ్లే ప్రధాన రహదారి శిథిలమై 8 ఏళ్లు కావస్తున్నా గత వైసీపీ ప్రభుత్వ నిర్వాకం వలన రహదారి పనులు ముందుకు సాగలేదు. గుంటూరు-పొన్నూరు మీదగా రేపల్లె, కృష్ణా జిల్లా నాగాయలంక వెళ్లాలంటే ఈ రహదారి ఆధారం. అలాంటి అంతర జిల్లాలను కలిపే ప్రధాన రహదారి పొన్నూరు పట్టణం నుంచి చందోలు వరకు 6 కిలోమీటర్ల మేర నిర్వహణ లోపం వలన పూర్తిగా ధ్వంసం అయింది. అడుగుకో గుంత, గజానికో గొయ్యి, ఏర్పడడంతో ఈ రహదారిపై ప్రయాణం వాహన చోదకులకు నరక ప్రాయంగా మారింది. ఈ రహదారి పూర్తిగా ధ్వంసం అవడంతో 2018లో అప్పటి తెలుగుదేశం ప్రభుత్వం న్యూ డెవలప్‌మెంట్ బోర్డు నుంచి రహదారి నిర్మాణానికి రూ 8 కోట్లు మంజూరు చేసింది. అయితే టెండర్ల ప్రక్రియ అనుమతులు పూర్తయ్యేనాటికి ఎన్నికల కోడ్ అమలులోకి రావడంతో పనులు ముందుకు సాగలేదు. 2019లో వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి రావడంతో ఈ అభివృద్ధి పనులను పూర్తిగా పక్కన పెట్టింది. పొన్నూరు పట్టణం నుంచి గుంటూరు వైపు నుంచి వచ్చే ప్రతి వాహనం రేపల్లె, నిజాంపట్నం, కృష్ణా జిల్లాలో నినాగాయలంక వంటి ప్రాంతాలకు వెళ్లాలంటే వాహనాలు తీవ్రంగా ఇబ్బందులుపడడంతో చుట్టూ తిరిగి వెళ్లాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. ఈ రహదారిపై వర్షం కురిస్తే గుంతెక్కడో తెలియక అనేక సందర్భాలలో వాహనాలు ప్రమాదాలకు గురయ్యాయి. అలాగే బాపట్ల జిల్లాలోని చందోలు గ్రామంలో ఉన్న ప్రముఖ పుణ్యక్షేత్రం బగళాముఖి ఆలయం ఉండడంతో ఈ ఆలయానికి తరచూ ఈ రహదారిలోనే రాజకీయ, అధికార ప్రముఖులు వెళ్లి వస్తుంటారు. రహదారి దుస్థితి చూసిన సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్‌వీ రమణ సైతం రహదారి నిర్మాణం చేపట్టాలని అప్పటి ప్రభుత్వాన్ని కోరారు. అయినప్పటికి రహదారి పనులు చేపట్టడానికి ప్రభుత్వం ఆసక్తి చూపలేదు.

ఏడు మీటర్ల మేర విస్తరణ..

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత పొన్నూరు మీదగా సంగుపాలెం కోడూరు చందోలు గ్రామం వరకు వెళ్లే రహదారి దుస్థితిని ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్రకుమార్ ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లారు. రోడ్లు భవనాలు శాఖ అధికారులు కాంట్రాక్టర్‌ను పిలిపించి పాత బిల్లులు ప్రభుత్వం నుంచి మంజూరు చేయించడంతో రహదారి నిర్మాణానికి మార్గం సుగమమయింది. పొన్నూరు పట్టణం నుంచి చందోలు గ్రామం వరకు ఉన్న ఈ రహదారి సుమారు 7 కిలోమీటర్ల పొడవునా 5.5 మీటర్ల వెడల్పుతో ఉంది. ఈ రహదారి నిర్మాణానికి న్యూ డెవలప్‌మెంట్ బోర్డు రూ 8 కోట్లు మంజూరు చేయడంతో ప్రస్తుతం ఆ రహదారిని 7 మీటర్ల మేర విస్తరించడానికి అనుమతులు వచ్చాయి. సంగుపాలెం కోడూరు గ్రామంలో 800 మీటర్ల మేర రహదారి బాగుండడంతో ఆ రహదారిని వదిలి మిగిలిన రహదారిని త్వరితగతిన పూర్తి చేయడానికి సన్నాహాలు జరుగుతున్నాయి. అనుమతి పొందిన నిర్మాణ సంస్థ ఇప్పటికే రహదారిపై యంత్ర సామాగ్రిని సమకూర్చుకుని రోడ్డును విస్తరించే పనిలో భాగంగా ట్రెంచ్ కటింగ్ పనులను ప్రారంభించింది. రహదారి ధ్వంసం అయిన ప్రాంతంలో నీటిని పూర్తిగా తొలగించి రహదారిని పూర్తిగా నిర్మించనున్నారు. ఈ రహదారి నిర్మాణం పూర్తయితే వేలాది వాహనాల రాకపోకలకు మార్గం సుగమవుతుంది. ప్రస్తుతం చుట్టూ తిరిగి వెళుతున్న వాహనాలు ఈ రహదారి అందుబాటులోకి వస్తే రవాణా సమయం తగ్గి రాకపోలకు వెసులుబాటు కలుగుతుందని వాహనదారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. రహదారి నిర్మాణ పనులు ప్రారంభం కావడంతో 8 ఏళ్ల నిరీక్షణకు తెరపడనుందని హర్షం వ్యక్తం అవుతోంది.



అధ్వానంగా ఉన్న పొన్నూరు-చందోలు రహదారి (ఫైల్)

వీవీఐటీయూలో ముగిసిన ఎన్‌సీసీ శిక్షణ శిబిరం



ముగింపు శిక్షణ శిబిరంలో పాల్గొన్న ఎన్‌సీసీ అధికారులు

పెదకాకాని, మే 10(ఆంధ్రజ్యోతి): వాసిరెడ్డి వెంకటాద్రి ఇంటర్నేషనల్ టెక్నలాజికల్ విశ్వవిద్యాలయంలో గత పదిరోజులుగా నిర్వహిస్తున్న 10ఏ బెటాలియన్ బాలికల వార్షిక శిక్షణ శిబిరం శనివారం ముగిసింది. వివిధ విద్యాసంస్థలకు చెందిన 426మంది క్యాడెట్లు ఈ శిబిరంలో పాల్గొని దేశభక్తి, క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలను పెంపొందించుకున్నారనీ, తొలిసారిగా ఏర్పాటుచేసిన సాహసవిన్యాస పోటీలలో విద్యార్థులు ప్రదర్శించిన స్ఫూర్తి ప్రశంసనీయమని బెటాలియన్ కమాండింగ్ అధికారి లెఫ్టినెంట్ కల్నల్ ఎస్ఏఎస్ సుదర్శన్ తెలిపారు. ఈ శిక్షణ శిబిరంనందు కెడెట్లకు వ్యాయామం, యోగా, కవాతు ఆయుధాలపై అవగాహన, ఫైర్‌ఫైటింగ్, సి.పి.ఆర్, మ్యాప్ రీడింగ్, త్రివిధ దళాల అంశాలపై శిక్షణను అందించారు. రోప్‌వే కొండలు ఎక్కడం వంటి సాహసకృత్యాలతోపాటు వాలీబాల్, ఖోఖో వంటి ఆటలలో పోటీలు నిర్వహించి పురస్కారాలు అందించారు. ముగింపు వేడుకలలో భాగంగా క్యాడెట్లు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు, దేశభక్తిగీతాలకు ప్రదర్శించిన నృత్యాలు అలరించాయి. కార్యక్రమంలో బెటాలియన్ కమాండింగ్ అధికారి లెఫ్టినెంట్ కల్నల్ ఎస్‌ఏఎస్ సుదర్శన్, అడ్మినిస్ట్రేటివ్ అధికారి మేజర్ అవినాష్ సట్వాల్, వీవీఐటీ ఎన్‌సీసీ ఆఫీసర్ ఎ.శ్రీవాణి, సిబ్బంది పాల్గొన్నారు.

తాగునీరందేలా చూడండి

● మంత్రి మనోహర్‌కు గ్రామస్తుల వినతి

తెనాలిరూరల్, మే 10(ఆంధ్రజ్యోతి): తమ గ్రామంలో మంచినీటి పైపులైన్లు మురుగుకాలువలోనే వేశారు.. దీంతో తాగునీరు కలుషితమై వస్తున్నాయి.. పరిశుభ్రమైన నీరు సరఫరా అయ్యేలా చూడాలని రాష్ట్ర పౌరసరఫరాలశాఖ మంత్రి నాదెండ్ల మనోహర్‌ను కొలకలూరు గ్రామస్తులు కోరారు. శనివారం మండలంలోని కొలకలూరు విచ్చేసిన మంత్రిని పలువురు గ్రామస్తులు కలిసి వారి సమస్యలను వివరించారు. ముఖ్యంగా గత వైసీపీ హయాంలో మురుగునీటి కాలువల్లో మంచినీటి పైపులైన్లు వేయడం ద్వారా వాటికి లీకులు ఏర్పడి ఆ నీరు పైపుల్లో దిగి కలుషితమై సరఫరా కావడంతో వాటిని తాగిన కాలనీ ప్రజలు అనారోగ్యసమస్యల బారిన పడ్డారని తెలిపారు. ఆ సమయంలో ఓ బాలిక డయేరియా లక్షణాలతో మృతి చెందిందని, పలువురు ఆ లక్షణాలతో చికిత్స పొందారని వివరించారు. గ్రామంలో ఏన్నో ఏళ్లుగా ఉన్న తాగునీటి సమస్య పరిష్కారానికి చొరవ చూపాలని మంత్రికి విన్నవించారు. స్పందించిన మంత్రి మనోహర్ త్వరలో పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.

ఆలయానికి టేబుళ్లు, స్టూల్స్ విరాళం



స్టీల్ టేబుల్స్, స్టూల్స్ అందజేసిన దాతలను సత్కరిస్తున్న ఆలయ ఉప కమిషనర్ లీలా కుమార్

పెదకాకాని, మే 10(ఆంధ్రజ్యోతి): పెదకాకాని శ్రీమల్లేశ్వరస్వామి దేవస్థాన అన్నప్రసాద వితరణ భవనానికి భక్తులు కూర్చొని అన్నప్రసాదం స్వీకరించుటకు స్టీల్ టేబుల్స్ స్టూల్స్‌ని దాతల సహకారంతో ఏర్పాటు చేసినట్లు ఆలయ ఉపకమిషనరు గోగినేని లీలాకుమార్ తెలిపారు. గుంటూరులో ప్రముఖ వైద్యులు, పీపుల్స్ ట్రామా అండ్ ఎమర్జెన్సీ హాస్పిటల్ డాక్టర్ కేసరి వెంకటేశ్వరరెడ్డి, భార్య వెంకట ప్రియాంక, వారి పిల్లలు జాహ్నవి, కౌషిక్‌లతో కలిసి రూ.లక్ష విలువ కలిగిన 6 స్టీల్ టేబుల్స్ 30 స్టూల్స్ దేవస్థాన కార్యనిర్వహణాధికారికి అన్నప్రసాద వితరణ భవనం నందు అందించారు. గతంలో కూడా ఈ దాతలు 15 స్టీల్ టేబుల్స్ 75 స్టూల్స్ అందించినట్లు ఆలయ ఉపకమిషరు తెలిపారు. దాతలకు ప్రత్యేక దర్శనం, ఆలయ వేద పండితులు, అర్చకస్వాములచే వేద ఆశీర్వచనం చేయించి శ్రీస్వామివారి శేషవస్త్రాలతో సత్కరించినట్లు ఆలయ ఉపకమిషనరు గోగినేని లీలాకుమార్ తెలిపారు. ఆలయ అభివృద్ధికి, నిత్య అన్నప్రసాదానికి, గోశాల నిర్వహణకు దాతలు సహాయ సహకారాలు అందిచవలసినదిగా భక్తులకు విజ్ఞప్తి చేశారు.

సిమెంట్ బల్లల బహూకరణ

పెదకాకాని గ్రామానికి చెందిన రాష్ట్రటీడీపీ సీనియర్ నాయకుడు, శ్రీ మల్లేశ్వరస్వామి సేవా సమితి అధ్యక్షుడు బోయపాటి వెంకటరమణ ఆలయ ప్రాంగణంలో భక్తులు కూర్చొనుటకు 10 సిమెంట్ బల్లలను బహూకరించినట్లు ఆలయ ఉపకమిషనరు లీలాకుమార్ తెలిపారు.

ప్రేక్షకులను అలరించిన సాంఘిక నాటకం

తెనాలి అర్బన్, మే 10 (ఆంధ్రజ్యోతి) : రూరల్ మండలం కఠెవరంలో శుక్రవారం రాత్రి ప్రదర్శించిన సింహమంటి చిన్నోడు సాంఘిక నాటకం ప్రేక్షకులను అలరించింది. శ్రీవీరబ్రహ్మేంద్ర స్వామి ఆరాధనోత్సవాలను పురస్కరించుకుని మాజీ సర్పంచ్ గంపల శివనాగేశ్వరరావు రచించి దర్శకత్వం వహించిన నాటకాన్ని ప్రదర్శించారు. గోపికృష్ణ ఫ్రెండ్స్ కళానికేతన్ ఆధ్వర్యంలో ప్రదర్శించిన నాటకం నేటి సమకాలీన రాజకీయాలకు అద్దం పట్టింది. బెల్లంకొండ వెంకట్, తాడిబోయిన నాగేశ్వరరావు, ఆరాధ్యుల ఆదినారాయణ, విజయసారధి, శంకరరావు, శ్రీనివాసరావు, హైమారావు, రామారావు తదితరులు నటించారు.



నాటకంలో సన్నివేశం

గంగానమ్మతల్లిని దర్శించుకున్న ఆలపాటి



గంగానమ్మతల్లిని దర్శించుకుంటున్న ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్

తెనాలిరూరల్, మే 10 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కొలకలూరులో కొలువుదీరి ఉన్న గ్రామదేవత శ్రీ గంగానమ్మతల్లిని ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ దర్శించుకున్నారు. శనివారం ఆలయ 16వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించిన పూజాకార్యక్రమాల్లో ఆలపాటి పాల్గొని అమ్మవారిని దర్శించి ప్రత్యేక పూజలు జరిపారు. అనంతరం ఆలపాటి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ అమ్మవారి దయతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో తులతూగాలని వేడుకున్నట్లు చెప్పారు. తొలుత ఆలయానికి విచ్చేసిన ఆలపాటిని ఆలయ కమిటీ సభ్యులు, కూటమి శ్రేణులు మర్యాదపూర్వకంగా ఆహ్వానించి దర్శనం అనంతరం తీర్థప్రసాదాలు అందజేశారు.



కేసు వివరాలను తెలుపుతున్న సీఐ రమేష్‌బాబు పక్కన ఎస్సై ప్రకాష్‌రావు తదితరులు

వ్యభిచారానికి పాల్పడితే కఠినచర్యలు

తెనాలి, మారీసుపేట, మే 10(ఆంధ్రజ్యోతి): మహిళలను వ్యభిచార వృత్తిలోకి దించి వ్యభిచార కేంద్రాలు నిర్వహిస్తే చట్ట ప్రకారం కఠినచర్యలు తీసుకుంటామని సీఐ రమేష్‌బాబు హెచ్చరించారు. శుక్రవారం వ్యభిచార గృహాలపై ఆకస్మిక దాడులు నిర్వహించారు. ఈ దాడులలో మహిళలు, విటులు, నిర్వాహకులను అదుపులోకి తీసుకున్నారు. శనివారం త్రీటౌన్ పోలీస్ స్టేషన్‌లో నిందితులను చూపుతూ కేసు వివరాలను సీఐ వెల్లడించారు. స్థానిక పాండురంగపేట, చెంచుపేటలలో వ్యభిచార గృహాలను నిర్వహిస్తున్నారన్న సమాచారంతో దాడులు నిర్వహించగా పాండురంగపేటలో వ్యభిచార గృహాలను నిర్వహిస్తున్న కఠెవరం గ్రామానికి చెందిన వట్టిగుంట విజయలక్ష్మి, పాండురంగపేటకు చెందిన షేక్ నగీనాలు, విటుడు, చెంచుపేటలో వ్యభిచార గృహాన్ని నిర్వహిస్తున్న బాలాజీరావు పేటకు చెందిన షేక్ గఫూర్, వట్టిప్రోలు హిమబిందు, విటుడు, బాధితురాళ్లను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు సీఐ తెలిపారు. ఎవరైనా చట్టవ్యతిరేక చర్యలకు పాల్పడుతూ వ్యభిచారం చేసినా, వ్యభిచార గృహాలను నిర్వహించినా కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ ఊబిలోకి దిగి చక్కని జీవితాలను పాడుచేసుకోవద్దని, కుటుంబ గౌరవాలను పోగొట్టుకోవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై ఎన్ ప్రకాశ్‌రావు, పీసీలు పి.మురళి, కె.బాబురావు, ఎస్ జైకర్, పీసీ పి.కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.

యుద్ధంలో విజయాన్ని కాంక్షిస్తూ పూజలు



పూజల్లో పాల్గొన్న కూటమి కార్యకర్తలు

తెనాలి అర్బన్, మే 10(ఆంధ్రజ్యోతి): పాకిస్తాన్‌తో జరుగుతున్న యుద్ధంలో భారత్ సంపూర్ణ విజయం సాధించాలని కోరుతూ కూటమి కార్యకర్తలు శనివారం పూజలు చేశారు. రూరల్ మండలం అంగలకుదురులోని మల్లికార్జునస్వామి ఆలయంలో అభిషేకాలు చేశారు. కార్యక్రమంలో బీజేపీ నియోజకవర్గ కన్వీనర్ కఠారి వాసుదేవనాయుడు, కడియాల నందకిషోర్, కనగాల శ్రీనివాస్, వీరయ్య, ప్రసాద్, జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

కౌలు రైతు ఆత్మహత్య

పొన్నూరుటౌన్ మే 10(ఆంధ్రజ్యోతి): కౌలుకు పొలం తీసుకుని సాగు చేయడంతో పంటల దిగుబడి రాక పండించిన పంటకు సరైన ధర లభించక చేసిన అప్పులు తీర్చే మార్గం లేక కౌలు రైతు ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన శనివారం వెలుగు చూసింది. రూరల్ ఎస్ఐ కిరణ్ కథనం ప్రకారం మండల పరిధిలోని వెల్లలూరు గ్రామానికి చెందిన నక్కా నరసింహారావు(45) గత కొంతకాలంగా గ్రామంలో ఏడెకరాల మాగాణి భూములు కౌలుకు సాగు చేస్తున్నాడు. ఇటీవల ధాన్యంకు సరైన ధర లేకపోవడం, పంటలు కూడా సరిగా పండక పోవడంతో చేసిన అప్పులు తీర్చేదారి లేక గురువారం కలుపు మందు తాగి ఆత్మహత్యయత్నానికి పాల్పడ్డాడు. ఇది గమనించిన స్థానికులు, బంధువులు నరసింహారావును 108 వాహనంలో చికిత్స నిమిత్తం గుంటూరు జీజీహెచ్‌కు తరలించారు. చికిత్స పొందుతూ నరసింహారావు శుక్రవారం రాత్రి మృతి చెందాడు. నరసింహా రావు బంధువుల ఫిర్యాదు మేరకు రూరల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.